ప్రజాశక్తి

బుధవారం 14 జూన్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

3 గంటలు నిలిచిన ప్యాసింజర్

అవస్థలు పడ్డ ప్రయాణికులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ రైల్వేస్టేషన్‌లో మంగళవారం ఉదయం ప్యాసింజర్ రైలు మూడు గంటల పాటు ఆగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బిట్రగుంట నుంచి విజయవాడ వెళ్లే ప్యాసింజరు తెల్లవారు జామున ఐదు గంటలకు శింగరాయకొండ రైల్వేస్టేషన్‌కు చేరుకుంది. ముందు రైల్వే స్టేషన్‌లో ట్రాక్ మరమ్మత్తులు ఉన్నాయని ఈ రైలు ఈ స్టేషన్లో నిలిపివేశారు. దాదాపు మూడు గంటల పాటు స్టేషన్‌లో రైలు నిలిపి వేయడంతో విజయవాడ వైపు వెళ్లాల్సిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎందుకు ఆపారో ప్రయాణికులకు తెలియలేదు. ఎవరూ సమాచారం చెప్పకుండా రైలు నిలిపివేయడంతో.. ఎప్పుడు మళ్లీ బయలుదేరుతుందో తెలియక ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు.

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

తాగునీటి బిల్లులు వెంటనే అప్‌లోడ్ చేయాలి

3లో

ఇవేం బిల్లులు బాబోయ్!

- మే కరెంటు బిల్లులు చూసి జనం లబోదిబో..
- యూనిట్లకు తోడు ఆరు రకాల ఛార్జీలు
- బిల్లులో రూ.500 వరకూ ఈ ఛార్జీల భారమే..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మే నెలలో వాడకం తాలూకు కరెంటు బిల్లులు చూసి జనం లబోదిబోమంటు న్నారు. అసలే ఎండలకు ఏసీలు బాగా వాడారు. బిల్లులు ఇలా ఉంటాయని తెలిస్తే వాటి వాడకం కూడా తగ్గించేవాళ్లేమో.. ఎండలకు కరెంటు వాడకం పెరిగింది. ఎటూ బిల్లులు కొద్దిగా పెరుగుతాయనే భావనలోనే జనం ఉన్నారు. అయితే దీన్ని అలుసుగా తీసుకొని అన్ని రకాల యూజర్, ట్రూ అప్ ఛార్జీలు మోగించేశారు. రెండున్నర వేల బిల్లులో ఇవే రూ.500 వరకూ ఉంటు న్నాయి. దీంతో మధ్యతరగతి వర్గాల్లోనూ ఈ బిల్లులు కలవరపెడుతున్నాయి. మొత్తం మీద 20 శాతం భారం వీటి వల్లనే పెరిగింది.

కరెంటు ఛార్జీలను ఏదో రూపంలో పెంచుతూనే ఉన్నారు. ఏసీ ఉంటే కనీసం రూ.2 వేలు దాటుతోంది. ఇపుడు ఏసీలు వాడకం అనివార్యమైంది. వాతావరణంలో వచ్చిన మార్పులు ఎక్కువ మంది ఏసీలు వినియోగించేలా చేశాయి. అదే స్థాయిలో కరెంటు బిల్లులు కూడా భారంగా మారాయి. ఈ నెలలో వచ్చిన బిల్లులను పరిశీలిస్తే ఎప్పుడూ వేసే ఛార్జీలతో పాటు మరో మూడు అదనంగా కలిశాయి. అంటే ఆరు రకాల ఛార్జీలు వేశారు. కరెంటు యూనిట్లకు ఇవి అదనంగా వడ్డించారు. జిల్లాలో ఎంత భారమనేదీ చూడాల్సి ఉంది. గృహ వినియోగదారుల నుంచి నెలకు రూ.125 కోట్లు వరకూ డిమాండ్ వుంది.



MIN/ENERGY CHRGS	2145.75
FIXED CHARGES	10.00
CUSTOMER CHARGES	55.00
ELECTRICITY DUTY	21.24
INTEREST ON ED	0.00
SURCHARGE	0.00
GRID CHARGES	0.00
SHORT FALL	0.00
OTHER CHARGES	0.00
ADJUSTMENTS	0.00
TRUE-UP (11/36)	92.03
FPPCA Charges (05/202)	86.84
FPPCA Charges (04/2023)	129.60
Loss/Gain (+ / -)	-0.46
GOVT SUBSIDY	0.00
BILL AMT	2540.00
ARREARS	0.00
TOTAL DUE	2540.00
AGL Demand	0.00
ACD Amount	0.00
DUE DATE	23/Jun/2023
DISCONNECTION DATE	10/Jul/2023
LAST PAID :2096.00 on 13-05-23	
SD Available	100.00

Make Digitalpayment using Web/Mo

అదనపు ఛార్జీలతో పెరిగిన బిల్లు

ఇప్పుడు ఈ ఛార్జీల ఆదాయం అదనంగా రానుంది. ఈ ఛార్జీలను ఎలా వేశారో ఒక బిల్లును పరిశీలిస్తే ...మంగమూరు రోడ్డు లోని ఓ ఇంటికి రూ.2540 బిల్లు వచ్చింది. ఇందులో ఎనర్జీ ఛార్జి అంటే కరెంటు యూనిట్లకు రూ.2145.79 ఉంది. దీనిని అదనంగా ఆరు రకాల ఛార్జీలను వేశారు. ఫిక్సడు ఛార్జీల పేరుతో రూ.10, కస్టమర్ ఛార్జీ రూ.55, ఎలక్ట్రిసిటీ డ్యూటీ రూ.21.24 వేయగా.. ట్రూఅప్ ఛార్జీ పేరుతో రూ.92.03 పడింది. ఇక 2001 మే నెలకు సంబంధించిన యూజర్‌ఛార్జీ రూ.86.84 పడగా 2003 ఏప్రిల్ యూజర్‌ఛార్జీ పేరుతో 129.60 వేశారు. లైన్‌లాస్ కింద 46 పైసలు చూపారు. ఇలా పలు రకాలుగా ఇతర ఛార్జీల పేరుతో బిల్లుల మోత మోయిస్తున్నారు. నెలనెలా వాడుకున్న కరెంటుకు డబ్బులు చెల్లిస్తూనే ఉన్నారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో యూనిట్ ఛార్జీలను నేరుగా పెంచితే వ్యతిరేకత వస్తుందనే భావనతో అడ్డదారిలో బిల్లులను పెంచడం పరిపాటైంది. యూజర్‌ఛార్జీలు పేరుతో కరెంటు బిల్లులు పెంచడం విడ్డూరంగా ఉంది. సర్దుబాటు పేరుతో ఓ సారి పెంచుతారు. ఇంధనం ధరలు పెరిగాయనే పేరుతో మరోసారి పెంచుతారు. ఇలా కరెంటు బిల్లులు పదేళ్ల క్రితం రూ.1000 ఉంటే ఇప్పుడు రెండు వేలు దాటాయి. ఎన్ని రెట్లు పెరిగాయో చెప్పాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ఎండలకు కరెంటు వాడకం కూడా పెరిగింది. దీన్ని అడ్డం పెట్టుకుని అన్ని రకాల ఛార్జీలు ఇప్పుడే వేశారు. దీంతో బిల్లులు 30 శాతం పెరిగాయి.

'అంగన్‌వాడీ' చిన్నారులలో

పోషణ లోపం నివారణకు చర్యలు

- అంగన్‌వాడీల పోస్టులన్నీ భర్తీ చేయాలి
- నిర్లిప్తంగా వ్యవహరించే అధికారులపై చర్యలు
- కలెక్టర్ రంజిత్‌బాషా

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని చిన్నారులలో పోషణ లోపం నివారణపై అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో సంక్షేమ పథకాల అమలుతీరుపై సంబంధిత అధికారులు, పర్యవేక్షకులతో మంగళవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో ఆయన సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులంతా ఆరోగ్యంగా ఎదగడానికి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు వారికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. వై.యస్.ఆర్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా చిన్నారుల్లో పోషణ లోపాన్ని నివారించాలన్నారు. సుస్థిరాభివద్ధి లక్ష్యాల సాధనలో 8 అంశాలు పురోగతిలో ఉండేలా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సంపూర్ణ పోషణ పథకం జిల్లాలో 78 శాతం నమోదు కావడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు, ఆయాల పోస్టులు జిల్లాలో ఎక్కడా ఖాళీలు ఉండరాదన్నారు. వాటిని భర్తీ చేసే ప్రక్రియ ఆర్.డి.ఒ ఆధ్వర్యంలో ప్రతినెలా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్లిప్తంగా వ్యవహరించే అధికారులపై క్రమశిక్షణా చర్యలు ఉంటాయన్నారు. పోషణ లోపానికి గురైన లబ్ధిదారుల నివాసాలకు ఐ.సి.డి.ఎస్ సూపర్ వైజర్లు స్వయంగా వెళ్లాలని ఆదేశించారు. లబ్ధిదారులకు అవగాహన కల్పించడంతో పాటు చైతన్యపరచాలన్నారు. ఎత్తుకు తగిన బరువు, వయస్సుకు తగిన ఎదుగుదల లేకపోతే అలాంటి చిన్నారులను గుర్తించి ప్రత్యేకంగా సంపూర్ణ పోషణ పూర్తిగా అందించాలన్నారు. కిశోర బాలికల్లో రక్తహీనత నివారణపై విస్తతమైన అవగాహన కల్పించి ఐరన్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు.

చిన్నారులలో పోషణ లోపం నివారించేందుకు ఐసీడీఎస్ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. నగరం మండలంలో వయస్సుకు తగిన బరువులేని 48 మంది చిన్నారులు ఉండగా 26 మందికే సంపూర్ణ పోషణ ఇవ్వడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. వేమూరు మండలంలో 74 మందికి గానూ 46 మందికి, బాపట్ల మండలంలో 29 మందికి గానూ 20 మందికి, కొరిశపాడు మండలంలో 59 మందికి గానూ 30 మంది చిన్నారులకు మాత్రమే సంపూర్ణ పోషణ ఇవ్వడం ఏమిటని అధికారులను నిలదీశారు. అధికారులు, సూపర్ వైజర్ల నుంచి సరైన సమాధానం ▶ 2లో

నిబంధనలు పాటించని విద్యాసంస్థల

గుర్తింపును రద్దు చేయాలి

డిఇఒకు ఎస్‌ఎఫ్‌ఐ వినతి

డిఇఒకు వినతిపత్రం ఇస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నేతలు

ప్రజాశక్తి -బాపట్ల

నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ బాపట్ల జిల్లా కార్యదర్శి ఆర్య డిమాండ్ చేశారు. ఈ మేరకు డిఇఒ రామారావుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్య మాట్లాడుతూ విద్యాసంస్థలను వ్యాపార సంస్థలుగా మారిస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. విద్యాహక్కు చట్టం జీవో నెంబర్ 1 అమలు చేయాల్సిందేనన్నారు. జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కి తమకు ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నాయని తెలిపారు. పాఠశాలలో యూనిఫాం, పుస్తకాలు, నోట్ బుక్స్, బెల్టు, బూట్లు అమ్ముతున్నారని తెలిపారు. ఇది విద్యాహక్కు చట్టం జీవో నెంబర్.1కి వ్యతిరేకమన్నారు. అయినప్పటికీ విద్యాశాఖ అధికారులు తమకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కొత్తగా అడ్మిషన్ తీసుకునే వారి దగ్గర నుంచి నిబంధనలకు విరుద్ధంగా రూ.2 వేల నుంచి రూ.5 వేల వరకు అడ్మిషన్ ఫీజు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. అలా వసూలు చేసిన విద్యాసంస్థలను గుర్తించి.. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీతో తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జీవో నెంబర్ 1/94 ప్రకారం ప్రతి పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీని తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. నిబంధనల ప్రకారం ఆట వస్తువులు, ఆటస్థలం లేని పాఠశాలలకు గుర్తింపు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. రెండో శనివారం, ఆదివారం, ఇతర ప్రభుత్వ సెలవు దినాల్లో పాఠశాలలు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా బాలికల కన్వీనర్ నాగలక్ష్మి, నాయకులు రవి, భాను తేజ, అలేఖ్య పాల్గొన్నారు.

పోషణ లోపం నివారణకు చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

రాకపోవడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం లక్ష్యాలను చేరుకోలేకపోతే అధికారులు ఏమి పనిచేస్తున్నారంటూ నిలదీశారు. నగరం మండలంలోని ఇద్దరు సూపర్‌వైజర్లకు షోకాజ్ నోటీసు ఇవ్వాలని, విచారణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. నిబద్ధతతో పనిచేయాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు.

గర్భిణీల్లో పోషణలోపం, రక్తహీనత నివారణపై అధికారులు ప్రత్యేక దష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 1,828 మంది గర్భిణీలు ఉండగా అందులో 1,188 మంది పోషణ లోపంతో బాధపడుతుండటంపై కలెక్టరు సమీక్షించారు. గర్భిణీలను ఆరోగ్యవంతులుగా చేయడానికి ప్రభుత్వం మంజూరు చేసిన సంపూర్ణ పోషణను సక్రమంగా అందించాలన్నారు. తద్వారా రక్తహీనత పూర్తిగా నివారించవచ్చన్నారు. చిన్నగంజాం మండలంలో 22 మంది గర్భిణీలు ఉండగా కేవలం 11 మందికే సంపూర్ణ పోషణ కిట్లు అందాయని, మిగిలిన వారికి ఎందుకు ఇవ్వలేదని అధికారులను ప్రశ్నించారు. పోషణ లోపం ఉన్నప్పటికీ అధికారులు నిర్లిప్తంగా పనిచేస్తున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఆరోగ్యమైన సమాజ నిర్మాణంలో అంగన్‌వాడీ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. సమావేశానికి మరింత ఆలస్యంగా వచ్చిన ఆరుగురు సూపర్‌వైజర్లకు షోకాజ్ నోటీసులు జారీచేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. సమావేశంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ పీడీ ఉమా, సిడిపిఒలు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **TANUBODDI ARUNAKUMARI**, (Old Name) W/o. **TANUBODDI SRINIVASA REDDY**, resident of F. No. 301, Lakshmi Nivas Apartment, Pragathi Nagar, Mangamuru Road, Ongole, Prakasam District, Andhra Pradesh

I have changed my name from **TANUBODDI ARUNAKUMARI** to **EMANI ARUNAKUMARI** (New name) W/o. **TANUBODDI SRINIVASA REDDY**, Hence forth i will be known as **EMANI ARUNAKUMARI** will be applicable for all purposes

కుంట ఆక్రమణలను పరిశీలిస్తున్న తహశీల్దారు

కాశినాయన కుంట పరిశీలన

ప్రజాశక్తి - గిద్దలూరు

గిద్దలూరు పట్టణంలో కాశినాయన నీటి కుంట ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని తహశీల్దారు విజయకుమారి మున్సిపల్ కమిషనర్ వై.రామకష్ణయ్యను కోరారు. ప్రజా ఉపయోగ కరమైన కాశినాయన నీటి కుంటను తహశీల్దారు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ కాశినాయన నీటి కుంట ఆక్రమణ దారులందరికీ నోటీసులు ఇవ్వాలన్నారు. కాశినాయన కుంట విస్తీర్ణం ఎ 7.66 సెంట్లు కాగా సుమారు సగానికి పైగా ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎలు వైపి. రంగయ్య, వెంకట రామయ్య పాల్గొన్నారు.

మాదిగల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - పంగులూరు

మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో టిడిపి మాదిగల ఆత్మీయ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొనేందుకు పంగులూరు మండలం నుంచి మాదిగ కార్యకర్తలు కార్లలో బయలుదేరి వెళ్లారు. బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద టిడిపి అద్దంకి నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు వలపర్ల సుబ్బారావు జెండా ఊపి కార్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రేణింగవరం మాజీ సర్పంచి అమర్తపూడి ఏసోబు, కార్యకర్తలు ముసలయ్య ,సురేష్, దాస్, పరిశుద్ధరావు, వెంకటరావు, పుష్పరాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
పర్చూరు

OS NO : 270/2022

Between:-
కొల్లా మల్లేశ్వరి ....వాది
V/s
మువ్వల సుబ్రహ్మణ్యం S/o ఆంజనేయులు (లేటు) R/o గోల్డ్ షాపు రోడ్డు పర్చూరు, పర్చూరు మండలం,బాపట్ల జిల్లా ...... ప్రతివాది

పై నెంబరు గల దావా మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు దావా సమన్లు పంపినను చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది 19-06-2023 ఉదయం గం 10.30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగాగానీ, వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదురు హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేదిఎడల మీ పరోక్షమునందు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది: 19-06-2023 ఇట్లు
వెంగలశెట్టి తిరుమలరావు
కారుమూడి ధనలక్ష్మి
న్యాయవాదులు,పర్చూరు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో

F.D.P.No. 288/2020
O.S.No. 274/2015

మోదేపల్లి అరుణ – పిటిషనరు / వాది
వర్సెస్
గుడిపూడి వెంకటేశ్వర్లు మరియు వగైరాలు - రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

నోటీసు

టు,
R4. **గుడిపూడి నందిని,** D/o లేట్ **వెంకటేశ్వర్లు,** పొన్నలూరు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లోని పరిహారం డిక్రీ కోరి మీ మీద పిటిషనరు దాఖలు చేసియుండుట వలన మీరు స్వయంగా కాని, మీ నుంచి సంపూర్ణ సంజాయిషీ పొందిన లాయరు ద్వారా కాని సదరు పిటిషన్ ప్రత్యుత్తరములు చెప్పగలందుకు **తేది: 05-07-2023** దికి వాయిదా వేయబడియున్నది. కావున పై తేదీన **ఉదయం 10:30 ని॥లకు** పై కోర్టువారి యెదుట హాజరై మీ సంజాయిషీ తెలుపుకొనవలసిందిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. పై తేదియందు మీరు హాజరుకాని యెడల మీ పరోక్షమందు పై దావా తీర్మానించెదరు.

వాయిదా : 05-07-2023

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
శ్రీ టి.గోపాలకృష్ణమూర్తి
పిటిషనరు తరపు లాయరు

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో

O.S.No. 1/2023

మల్లెబోయిన నారాయణమ్మ - వాది
వర్సెస్
పెండేల రఘురామయ్య - ప్రతివాది

నోటీసు

టు,
పెండెల రఘురామయ్య, S/o **వెంకటేశ్వర్లు,** D.No.9-28, జవహర్‌లాల్ వీధి, కనిగిరి గ్రామం మరియు మునిసిపాలిటీ, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని పరిహారం డిక్రీ కోరి మీ మీద వాది దాఖలు చేసియుండుట వలన మీరు స్వయంగా కాని, మీ నుంచి సంపూర్ణ సంజాయిషీ పొందిన లాయరు ద్వారా కాని సదరు దావా ప్రత్యుత్తరములు చెప్పగలందుకు **తేది: 23-06-2023** దికి వాయిదా వేయబడియున్నది. కావున పై తేదీన **ఉదయం 10:30 ని॥లకు** పై కోర్టువారి యెదుట హాజరై మీ సంజాయిషీ తెలుపుకొనవలసిందిగా నిన్ను ఆదేశించడమైనది. పై తేదియందు మీరు హాజరుకాని యెడల మీ పరోక్షమందు పై దావా తీర్మానించెదరు.

వాయిదా : 23-06-2023

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
శ్రీ టి.గోపాలకృష్ణమూర్తి
వాది తరపు లాయరు

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
పర్చూరు

OS. 307/2022

Between:-
నూతలపాటి రాజశేఖర్ .... వాది
V/s
పాలపర్తి నాగరాజు S/o రామ లింగయ్య R/O కొమర్నేని వారి పాలెం పర్చూరు మండలం, బాపట్ల జిల్లా ..... ప్రతివాది

పై నెంబరు గల ధావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు బావా సమన్లు పంపినను చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.19-6-2023 ఉదయం గం: 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని వకీలు గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమునందు తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది: 19-06-2023 ఇట్లు
వెంగలశెట్టి తిరుమలరావు
కారుమూడి ధనలక్ష్మి
న్యాయవాదులు,పర్చూరు.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.16/2021

మిచ్చెనగట్ల చిన్న పీరయ్య, తండ్రి: సుబ్బరత్నం, 54 సం॥లు, హిందూ, వ్యాపారం, నివాసం: మెయిన్ రోడ్డు, బేస్తవారిపేట గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా ...... వాది
వర్సెస్
మంచికంటి వెంకటరంగ సుబ్బరాయుడు, తండ్రి: శ్రీనివాసరావు, 40 సం॥లు, హిందూ, వ్యాపారం, శ్రీపద్మజ జ్యువెలరీ షాపు, వాసవీ కాంప్లెక్స్, నివాసం: బేస్తవారిపేట గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా .... ప్రతివాది

పై నెంబరు గల దావాను పై కోర్టు నందు ప్రతివాది పైన వాది ప్రామిసరి నోటు బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసి అనేక పర్యాయములు నీకు అనేక మార్లు నోటీసులు/సమన్లు పంపినప్పటికీ నీవు తీసుకోకుండా కావాలని ఉద్దేశ్య పూర్వకంగా ఉపేక్షించినందున కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా నోటీసు/సమను జారీ చేసినందున నీకు తెలియపరచడమైనది. కావున పై కోర్టు వారి ఎదుట తేదీ: 20-06-2023న ఉదయం 10:30 గంటలకు స్వయముగా గాన, వకీలు ద్వారా గానీ హాజరై నీ ఆక్షేపణలు తెలియపరచుకోగలవు. లేనియెడల నీ పరోక్షమందు కేసు విచారించి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా: 20-06-2023 ఇట్లు
మార్కాపురం **శ్రీ.కె.శ్రీనివాస్**
శ్రీమతి కె.విజయలక్ష్మి
అడ్వకేట్స్, మార్కాపురం

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
పర్చూరు

IA 106 /2023
in
OS.270/2022

Between:-
కొల్లా మల్లేశ్వరి .....పిటిషనరు
V/s
మువ్వల సుబ్రహ్మణ్యం S/o లేదు ఆంజనేయులు R/o డోర్ నెం : 14-107. గోల్డ్ షాపు రోడ్డు, పర్చూరు, పర్చూరు మండలం, బాపట్ల జిల్లా .... రెస్పాండెంట్

పై నెంబరు గల IA. 106/2023 in OS. 270/ 2022 పిటీషన్ను మీ పై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపిన ను చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది.19-06-2023 తేదీన ఉదయం గం. 10:30 నిమిషములకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేని యెడల మీ పరోక్షము నందు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది: 19-06-2023 ఇట్లు
వెంగలశెట్టి తిరుమలరావు
కారుమూడి ధనలక్ష్మి
న్యాయవాదులు,పర్చూరు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
పర్చూరు

IA NO 104/2023
in
OS 269/2022

Between:-
అడ్డగడ సీతారావమ్మ .....పిటిషనరు
V/s
మువ్వల సుబ్రహ్మణ్యం S/o లేదు ఆంజనేయులు R/o డోర్ నెం : 14-107. గోల్డ్ షాపు రోడ్డు, పర్చూరు, పర్చూరు మండలం ,బాపట్ల జిల్లా .... రెస్పాండెంట్

పై నెంబరు గల IA 104/2023 in OS 269/2022 పిటిషన్ను మీపై దాఖలు చేసి నీకు ఎన్ని మార్లు నోటీసులు పంపినను చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది 19-06-2023 న ఉదయం గం10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమునందు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది: 19-06-2023 ఇట్లు
వెంగలశెట్టి తిరుమలరావు
కారుమూడి ధనలక్ష్మి
న్యాయవాదులు,పర్చూరు.

దావా సమను

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS : 24 / 2023

Between:-
బోడావుల లక్ష్మి నారాయణ ....వాది
మరియు
కోట శ్రీదేవి వగైరాలు .... ప్రతివాదులు

To
D1 కోట శ్రీదేవి W/oలేటు శ్రీనివాసరావు.
D2 కోట కనిత్కర్ శాయి S/o లేటు శ్రీనివాసరావు
D3 కోట హేమంత్ శాయి S/o లేటు శ్రీనివాసరావు. All are కొడవలివారిపాలెం గ్రామము, కారంచేడు మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు దావా సమన్లు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది. 19-06-2023 న ఉ.10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలుగారి ద్వారా గా నీ పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని ఎడల మీ పరోక్షము నందు దావాను విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది: 19-06-2023 ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీ రమణి
న్యాయవాదులు, పర్చూరు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు
పర్చూరు

OS 269/2022

Between:-
అడ్డగడ సీతారావమ్మ .....వాది
V/s
మువ్వల సుబ్రహ్మణ్యం S/o లేదు ఆంజనేయులు R/o డోర్ నెం : 14-107. గోల్డ్ షాపు రోడ్డు, పర్చూరు, పర్చూరు మండలం ,బాపట్ల జిల్లా ..... ప్రతివాది

పై నెంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు దావా సమన్లు పంపినను చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది. 19-06-2023 ఉదయం గం.10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గాని వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుగు కొన వలసినది. లేనియెడల మీ పరోక్షమునందు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది: 19-06-2023 ఇట్లు
వెంగలశెట్టి తిరుమలరావు
కారుమూడి ధనలక్ష్మి
న్యాయవాదులు,పర్చూరు.

దావాసమను

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 859/2019

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెప్ బై బ్రాంచ్ మేనేజర్, అంజయ్య రోడ్డు బ్రాంచ్, ఒంగోలు ..వాది
వర్సెస్
ఎలమంచిలి శివ కుమారి ..... ప్రతివాది

టు
ఎలమంచిలి శివకుమారి
భర్త బాపూజీ చౌదరి, డోర్ నెంబర్ 37-1-188a బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ వద్ద, ఒంగోలు.

మీరు వాది బ్యాంకు వారి వద్ద తీసుకున్న బాకీ ని రాబట్టు కొనుటకు మీ పై నెంబర్ న దావా చేయగా మీ నోటిసు నిమిత్తం తేదీ 20.06.2023 ది కి వాయిదా వేసినారు కనుక వాయిదా రోజున ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టులో స్వయంగా గాని అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది20.06.2023
ఒంగోలు తేది 13.06.2023 ఇట్లు
ఆర్.వి.ఎస్ భరద్వాజ
వాది తరపున న్యాయవాది
మంగమూరు డొంక,ఒంగోలు

IA నోటీసు

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA : 97/2023
in
OS: 24 /2023

Between:-
బోడావుల లక్ష్మీనారాయణ ... పిటీషనరు
మరియు
కోట శ్రీదేవి వగైరాలు .... రెస్పాండెంట్స్

To
R1) కోట శ్రీదేవి W/o లేటు శ్రీనివాసరావు
R2) కోట కనిత్కర్ శాయి S/o లేటు శ్రీనివాసరావు
R3) కోట హేమంత్ శాయి S/o లేటు శ్రీనివాసరావు
All are కొడవలివారిపాలెం గ్రామము కారంచేడు మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు గల పిటిషనును మీ పై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది. 19-06-2023 న ది. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది . లేని ఎడల మీ పరోక్షమునందు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది: 19-06-2023 ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీ రమణి
న్యాయవాదులు, పర్చూరు.

ప్రజాశక్తి 3
బుధవారం 14 జూన్ 2023

వైసిపి నాయకుల ఘర్షణ

పోలీసు బందోబస్తు ఏర్పాటు

ప్రజాశక్తి-సింగరాయకొండ

సోమరాజుపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్నిమంగళవారం నిర్వహించారు. అందులో భాగంగా వైసిపి యువజన విభాగం అధ్యక్షుడు శీలం రాము ఇంటికి వైసిపి నాయకులు వెళ్లారు. ఈ క్రమంలో శీలం రాము కుటుంబ సభ్యులు, సోమరాజుపల్లి సర్పంచి యన్నా బత్తిన సరోజనమ్మ కుమారుడు డాక్టర్ యన్నా బత్తిన కార్తీక్ మధ్య కొంతసేపు వాదోపవాదనలు జరిగాయి. అనంతరం సోషల్ మీడియాలో కులాల మధ్య చిచ్చుపెట్టే విధంగా పోస్ట్ వచ్చింది. దీంతో పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో ఘర్షణ జరిగింది. పోలీసులు వెంటనే రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు .కులాల మధ్య ఘర్షణ వాతావరణం రావడంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. ఎస్ఐ ఫిరోజా ఫాతిమా, టంగుటూరు ఎస్ఐ ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

గ్యాస్ లీకై మంటలు చెలరేగి..

హోటల్, దుస్తుల దుకాణం దగ్ధం

ప్రజాశక్తి-సింగరాయకొండ

గ్యాస్ సిలిండర్ లీకై మంటలు చెలరేగడంతో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటన మండల పరిధిలోని ఊళ్లపాలెం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రాజారావు ఇంటి ముందు హోటల్ నిర్వహించు కుంటున్నాడు. ఇంటిలోపల దుస్తుల వ్యాపారం నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రోజులాగే గ్యాస్ వెలిగిస్తున్నాడు. గ్యాస్ లీకై మంటల చెలరేగాయి. పెంకిటిల్లు కావటంతో మొత్తం కాలిపోయింది. టంగుటూరు నుంచి అగ్నిమాపక వాహనం వచ్చి మంటలను అదుపు చేసేలోపు ఇల్లు పూర్తిగా ఖాళీ బూడిదయింది. కుటుంబ సభ్యులు కట్టు బట్టలతో బయటకు పరుగులు తీశారు. ఇంటిలోని సామగ్రి, వ్యాపారం కోసం తీసుకొచ్చిన దుస్తులు ఖాళీ బూడిదయ్యాయి. ప్రమాదంలో సుమారు రూ.7 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితుడు రామారావు తెలిపాడు.

మంటలలో కాలుతున్న హోటల్

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కురిచేడు

విద్యుత్ షాక్‌తో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన కురిచేడు మండలం ఆవులమంద గ్రామ పంచాయతీ పరిధిలోని ముష్ట గంగ వరంలో చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం క్యాంపు కార్యాలయంలో మంగళవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన కార్మికుడు మర్కందో పుట్టి (37) వ్యక్తి మతి చెందాడు. బతుకు దెరువు కోసం జార్ఖండ్ రాష్ట్రం నుంచి ఇరవై రోజులు క్రితం క్యాంపు కార్యాలయంలో కూలీ పనులు కోసం వచ్చాడు. విద్యుత్ తీగలు సరిచేయడం కోసం కరెంట్ స్తంబం ఎక్కాడు. ఈ క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై మతి చెందారు. మృతుడి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు.

మృతిచెందిన కార్మికుడు

గ్రానైట్ కార్మికుడు దుర్మరణం

ప్రజాశక్తి-చీమకుర్తి

గ్రానైట్ శ్లాబులు పైన పడటంతో కార్మికుడు దుర్మరణం చెందాడు. ఈ ఘటన స్థానిక గంగా ఎక్స్‌పోర్ట్సు పాలిషింగ్ యూనిట్‌లో మంగళవారం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన గ్రానైట్ కార్మికుడు దీపు(26) మృతి చెందాడు. గ్రానైట్ శ్లాబులు లోడింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు మీద పడటంతో దీపు అక్కడికక్కడే మృతి చెందాడు. యూనిట్ నిర్వాహకుల ఫిర్యాదు మేర ఎస్ఐ రామిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

నివాళులర్పిస్తున్న నాయకులు

శర్మిష్ట చౌదరి కృషి మరువలేనిది

ఎఐఆర్ డబ్ల్యుఒ రాష్ట్ర కార్యదర్శి సుజాత

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మనుస్మృతి ఆధారంగా మహిళల స్థాయిని దిగజార్చేందుకు ఫాసిస్టు శక్తులు నిత్యం శ్రమిస్తున్న క్లిష్ట తరుణంలో మనువాద, ప్రతిఘటనల నుంచి మహిళలకు విముక్తి కల్పించడంతోపాటు విప్లవ కర్తవ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కామ్రేడ్ శర్మిష్ట చౌదరి చేసిన కషి అపూర్వమైనదని ఎఐఆర్ డబ్ల్యుఒ రాష్ట్ర కార్యదర్శి సుజాత తెలిపారు. సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ పొలిట్ బ్యూరో సభ్యురాలు శర్మిష్ట చౌదరి ద్వితీయ వర్ధంతి మార్టూరులోని గన్నవరం రోడ్‌లో సిపిఐ(ఎంఎల్) రెడ్ స్టార్ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ మహ్మద్ బాషా ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. తొలుత శర్మిష్ట చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ మార్క్సిస్టు సిద్ధాంతం పై పటు ్టకలిగి, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై విశేష పోరాటం చేసిన కామ్రేడ్ శర్మిష్ట యావత్ ప్రపంచాన్ని వణికించిన కోవిడ్ మహమ్మారి బారిన పడి మతి చెందడం తీరని లోటని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) రెడ్‌స్టార్ బాపట్ల జిల్లా కార్యదర్శి మేకా ఇర్మియా, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లెపోగు ఇశ్రాయేలు, కార్మిక సంఘాల నాయకులు ఖాజా, ఎఐఆర్ డబ్ల్యుఒ నాయకులు నాగరాజా, క్రాంతిసీమ, తస్లీమా నస్రీన్, కుల నిర్మూలన నాయకులు రామకూరి విజయ కుమార్, జాన్ వెస్లీ, ఆంజనేయులు, సమతా సైనిక్‌దళ్ పర్చూరు నియోజకవర్గ కన్వీనర్ బొల్లాపల్లి బెంజిమెన్, సమతా సైనిక్ దళ్ యద్దనపూడి మండల కన్వీనర్ సఖ్యారి రాజశేఖర్, టైలర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఖాజావలి, మస్తాన్, గన్నవరం బాబు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ పోర్టు అప్‌డేట్‌ను సరిదిద్దుతాం

జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-వేటపాలెం

ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లోని ఆన్‌లైన్ పోర్టులో అప్‌డేట్‌లో లోపాలను సరిదిద్దు తున్నట్లు జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి టి.వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక బండ్ల ఆదెమ్మ మెమో రియల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. బాపట్ల జిల్లాలో పిల్లలకు వేసిన టీకాలు నూరు శాతం వేసినట్లుగా రికార్డుల్లో నమోదు చేశారన్నారు. ఆన్‌లైన్ పోర్టులో అప్‌డేట్‌లో అవకతవకలు ఉన్నట్లు తెలిపారు. సిబ్బందికి అవగాహన లేకపోడం, సాంకేతిక సమస్యల కారణంగా ఇలా జరిగిందా అనే అంశాన్ని పరిశీలి స్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా సంతరావూరు, వేటపాలెం, చిన్నగంజాం ప్రాథమిక కేంద్రాలను పరిశీలించా మన్నారు. ఈకార్యక్ర˘మంలో జిల్లా వైద్యా ధికారి విజయమ్మ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగేశ్వరరావు, డిపిఒ ప్రేమ పావని, డిసిఎం సుజాత పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాసరావు

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

మండల పరిధిలోనికోటవారి పాలెం గ్రామ సమీపంలో పేకాట శిబిరంపై దాడులు నిర్వహించి ఐదుగురు జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ వేమన తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.78, 460 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కొమర్నేనిపాలెంలో భారీ చోరీ

పర్చూరు : మండల పరిధిలోని కొమర్నేనివారిపాలెంలో భారీ చోరీ జరిగింది. గ్రామానికి చెందిన కొమర్నేని శ్రీనివాసరావు పొగాకు విక్రయించగా వచ్చిన రూ. 6.70 లక్షల నగదును బీరువాలో దాచాడు. పెట్టుబడులకు తెచ్చిన రుణాలు, కౌలు ఇచ్చేందుకు నగదు సిద్ధం చేసుకున్నాడు. ఈ క్రమంలో డబ్బులు అవసరం కావటంతో బీరువాలోని లాకరు తాళం కనిపించలేదు. ఆందోళనకు గురయ్యాడు. ఎంత వెతికినా లాకర్ తాళం కనిపించలేదు. చివరకూ లాకర్ పగులగొట్టి చూడగా అందులోని నగదు కనిపించలేదు. బీరువాలో దాచిని బంగారు ఆభరణాలు, మరో చోట పెట్టిన రూ. 25 వేల నగదు అలాగే ఉంది. ఈ మేరకు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. తెలిసిన వ్యక్తులే నగదు దొంగిలించి ఉంటారని ఎస్ఐ తెలిపారు. ఘటనా స్థలాన్ని మార్టూరు సిఐ ఫిరోజ్, పర్చూరు ఎస్ఐ చెంచుప్రసాద్ పరిశీలించారు.

బాలినేని ప్రణీత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కొత్తపట్నం

మండల పరిధిలోని ఈతముక్కలలో మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి తనయుడు, యువ నాయ కుడు బాలినేని ప్రణీత్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాయసాయ మండలి చైర్మన్ ఆళ్ళ రవీంద్ర రెడ్డి, సచివాలయం కన్వీనర్లు నజీర్, పుల్లయ్య, రావుల భాగ్యలక్ష్మి, కసుకుర్తి శ్రీను, లింగారెడ్డి సంజీవ్ రెడ్డి, మైనారిటీ నాయకుడు బాజీ, మహిళా నాయకులు అద్దురి పుల్లమ్మ, చక్రవర్తి, యశ్వంత్ కుమార్, అదిగోపుల రవి పాల్గొన్నారు

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR::ONGOLE
(Application for reference of a Dispute to Arbitration)
A.R.C.No.120/2022

Between:
M/s Chalapathi Chit Fund (P) Ltd.ONGOLE.Rep. by its Foreman/ Legal Asst, ...Disputant
Vs.
Mr. Chiyadri Mahendranath & Others ....Opponents

To
Opp-1: Chiyadri Mahendranath
S/o Brahmaiah,R/o.D.No.2-121,
Kasireddy Nagar Kanigiri Post & Mdl.,
Prakasam Dist

Please take notice that the above Dispute is filed against Opp-1 of you and four others for recovery of Rs.1,19,093/-(Rupees One Lakh Nineteen Thousand Ninety Three Only) and the same is posted on 07-07-2023 for the appearance you i.e. Opp-1 before the Deputy Registrar of Chits on 07-07-2023 at 10:30 AM that day the matter will be heard and decide ex-parte basis on the material available.

Order by
The Deputy Registrar of Chits Ongole

ఉపాధి చట్టం నిర్వీర్యానికి కుట్ర

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల

ప్రజాశక్తి- సంతనూతలపాడు

ఉపాధి హామీ చట్టానికి ఏడాదికి రెండు లక్షలు కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు తెలిపారు. చంద్రపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. నిత్యవసరాలు ధరలు విపరీతంగా పెరగడంతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచడం లేదన్నారు. భారీగా కోత పెడుతున్నట్లు తెలిపారు. ఈ ఏడాది ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్ రూ.60 వేల కోట్లు మాత్రమే కేటాయించినట్లు తెలిపారు. అందులో పాత బకాయిలు చెల్లిస్తే మిగిలేది రూ. 45 వేల కోట్లు మాత్రమేనని తెలిపారు. కూలీలకు సమ్మర్ అలవెన్స్, పలుగు, పారా, తట్టా పారితోషకం ఇవ్వటం లేదన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దారా సుబ్బారావు, బిల్లా పాపారావు, భాస్కరరావు, అంజయ్య పాల్గొన్నారు.


కూలీలతో మాట్లాడుతున్న నెరుసుల వెంకటేశ్వర్లు

ఉపాధి కూలీ మృతి

చెరుకుపల్లి : ఎండ తీవ్రతకు తాళలేక ఉపాధికూలి మృతి చెందాడు. ఈఘటన మండల పరిధిలోని ఆరుంబాక హరిజన వాడ సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన వేము సాగర్ బాబు (63) అనే వృద్ధుడు రోజులాగే ఉపాధి పనులకు వెళ్లాడు. పనులు నిర్వహిస్తున్న సమయంలో ఎండ తీవ్రతాళలేక సొమ్మసిల్లి పడిపోయాడు. తోటి కూలీలు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే సాగర్‌బాబు మతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విఆర్ఒ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

మృతిచెందిన సాగర్‌బాబు

స్థానికులతో మాట్లాడుతున్న బాచిన కృష్ణ చైతన్య

బీసీలకు అధిక ప్రాధాన్యత

రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ బాచిన

ప్రజాశక్తి-సంతమాగులూరు

రాష్ట్రప్రభుత్వం బీసీలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్, వైసిపి అద్దంకి నియోజకవర్గం ఇన్‌ఛార్జి బాచిన కష్ణ చైతన్య తెలిపారు. మండల పరిధిలోని పాత మాగులూరు సచివాలయ పరిధిలోని పుట్టావారిపాలెంలో గడపగడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. తొలుత గ్రామ సర్పంచి సన్నె బోయిన గురు యాదవ్ ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు అడ్డరోడ్డు జంక్షన్ వద్ద కృష్ణ చైనత్యకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కృష్ణ చైతన్య గడప గడపకూ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎనుబర్ల యలమంద, వైసిపి మండల కన్వీనర్ చింతా రామారావు, జడ్‌పిటిసి అడవి శ్రీనివాసరావు, నాయకులు అట్లా పెదవెంకటరెడ్డి, దుద్దేల గాలెయ్య, వెంకట్రావు, విప్పల ముసలారెడ్డి, ఓరుగంటి కోటిరెడ్డి, బండి కోటిరెడ్డి, ఆలూరి శ్రీనివాసరావు, సర్పంచులు, ఎంపిటిసిలు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫైడ్ పరీక్షలలో 253 మంది ఉత్తీర్ణత

ప్రజాశక్తి-వేటపాలెం

మైక్రోసాఫ్ట్ కంపెనీ నిర్వహించిన సర్టిఫైడ్ పరీక్షలలో 253 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. మైక్రోసాఫ్ట్ కంపెనీ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సౌజన్యంతో సర్టిఫికేషన్ కోర్సులు నిర్వహిస్తోందన్నారు. మైక్రోసాఫ్ట్ కంపెనీకి సంబంధించిన అత్యాధునిక కోర్సులలో ఇంజినీరింగ్ విద్యార్థులు రిజిస్టరై ఆధునిక టెక్నాలజీకి సంబధించిన వివిధ కోర్సులను అభ్యసించవచ్చునని తెలిపారు. మే 2022 నుంచి ఏప్రియల్ 2023 మధ్య కాలములో నిర్వహించిన పరీక్షలలో సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ నుంచి 253 మంది ఉత్తీర్ణత సాధించి సర్టిఫికెట్లు పొందినట్లు కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్ మొయిద వేణుగోపాలరావు తెలిపారు.మైక్రోసాఫ్ట్ సర్టిఫైడ్ అజూర్ ఫండమెంటల్స్, మైక్రోసాఫ్ట్ సర్టిఫైడ్ సెక్యూరిటి ఇంజనీర్ అసోసియేట్, మైక్రోసాఫ్ట్ సర్టిఫైడ్ అజూర్ డెవలపర్ అసోసియేట్ మైక్రోసాఫ్ట్ -సర్టిఫైడ్ అజూర్ డేటా ఇంజినీర్ అసోసియేట్, మైక్రోసాఫ్ట్ 365 సర్టిఫైడ్ ఫండమెంటల్స్ మైక్రోసాఫ్ట్ టెక్నాలజీ అసోసియేట్ సెక్యూరిటీ ఫండమెంటల్స్ కోర్సులను అభ్యసించి 1000 మార్కులకు గాను 700 నుంచి 900 కంటే ఎక్కువ మార్కులు సాధించి 253 మంది విద్యార్థులు మైక్రోసాఫ్ట్ కంపెనీవారు నిర్వహించిన సర్టిఫైడ్ పరీక్షలలో అర్హత సాధించినట్లు తెలిపారు. ఈ విద్యార్థులు వివిధ బహుళజాతి స్టాఫ్‌వేర్ కంపెనీలలో ప్రవేశం పొందుటకు మార్గం సులభతరం అవుతుందని ఆయన తెలిపారు. సర్టిఫైడ్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందలు తెలిపారు. అందుకు కషి చేసిన డిఎస్‌వి.శ్యామ్ కుమార్‌ను అభినందిచారు.

బాధితుడికి పరామర్శ

బల్లికురవ రూరల్ : మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు కూకట్లపల్లి సర్పంచి ఇప్పల అయ్యప్పరెడ్డి కుమారుడు ఇటీవల ప్రమాదంలో గాయపడ్డాడు. గుంటూరులోని ఉదయ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. అందులో భాగంగా రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్, వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కష్ణ చైతన్య మంగళవారం బాధితుడిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల పేరయ్య పాల్గొన్నారు.

నిందితులకు శిక్ష పడేలా చూడాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

నేరానికి పాల్పడిన వ్యక్తికి త్వరితగతిన కోర్టులో శిక్ష పడితే ఇతరులు అలాంటి నేరాలు చేసేందుకు భయ పడతారని, తద్వారా నేరాల సంఖ్య, నేర ప్రవత్తిని కట్టడి చేసి శాంతి భద్రతలు నెలకొల్పోవచ్చని ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుంచి పోలీస్ అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్‌పి కోర్టు మోనిటరింగ్ సిస్టంతో పెండింగ్ కేసులను త్వరిత గతిన ఎలా విచారణ పూర్తి చేయాలనే విషయంపై సమీక్షించారు. ప్రతి ఒక్క పోలీస్ అధికారి తమ పరిధిలో పెండింగ్ కేసుల్లో నిందితులకు శిక్ష పడటానికి ఎక్కువ అవకాశం ఉన్న 20 కేసులను ఎంపిక చేసుకోవాలన్నారు. వాటి ట్రయిల్ విషయంలో ప్రతిరోజు పర్యవేక్షిం చాలన్నారు. కోర్టు కానిస్టేబుల్, కోర్టు సిబ్బంది. న్యాయమూర్తులతో సత్సంబంధాలు కొనసాగించాలన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌పి వకుల్ జిందాల్

కేసు ముందుకు సాగేలా సాక్షులు స్వేచ్ఛగా, నిర్భయంగా సాక్ష్యం చెప్పేలా తర్ఫీదు ఇవ్వాలన్నారు. నిందితులు క్రమం తప్పకుండా కోర్టుకు హాజరయ్యేలాగా చూడాలన్నారు. ఇటీవల జరిగిన నేరాల్లో త్వరగా శిక్ష పడటానికి అవకాశం ఉన్న కేసుల్లో విచారణ త్వరగా పూర్త అయి నేరస్తులకు శిక్ష పడటం వల్ల కొత్తగా నేరం చేయాలనుకునే వాళ్ళకి భయం కలుగుతుందన్నారు. చాలా కాలంగా కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణ పూర్తయ్యేలాగా చూసి బాధితులకు న్యాయం చేయాలన్నారు. విచారణకు హాజరుకాని వారికి వారెంట్ జారీ చేయించి కోర్టుకు హాజరు అయ్యేలా చూడాలన్నారు. అధికారులు ఎంపిక చేసుకున్న 20 కేసుల్లో మహిళలపై జరిగిన కేసులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. బుధవారం, గురువారం జిల్లా వ్యాప్తంగా దిశ యాప్ డౌన్‌లోడ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని నిర్ణయిం చినట్లు తెలిపారు. అందులో భాగంగా జిల్లాలోని ప్రతి పోలీస్ సిబ్బంది సచివాలయ మహిళా పోలీసులు, గ్రామ, వార్డు వాలంటీర్లను సమన్వయపరచుకొని దిశ యాప్ డౌన్‌లోడ్ చేయించాలన్నారు. ప్రతి మహిళ సెల్‌పోన్‌లో దిశ యాప్ ఉండేలాగా చర్యలు తీసుకోవాలన్నారు. దిశ యాప్ డౌన్‌లోడ్ చేయించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహకాలు అందిస్తామని ఎస్‌పి తెలిపారు.

మహిళలు అభివృద్ధి చెందాలి

ప్రాజెక్టు డైరెక్టర్ అర్జున్‌రావు

ప్రజాశక్తి - పంగులూరు.

డ్వాక్రా మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వి నియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఇందిరా కాంతి పథకం ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ బి. అర్జున్‌రావు తెలిపారు. పంగులూరు లోని వెలుగు కార్యాలయంలో ఎపిఎం జ్యోతి ప్రసాద్ అధ్యక్షతన విఎఒలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జును రావు మాట్లాడుతూ మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. 35 శాతం రాయితీతో పిఎంఇజిపి పథకం ద్వారా బ్యాంకు రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. విఒఎలు కూడా ప్రభుత్వంలో ఓ భాగమేనని తెలిపారు. పొదుపు మహిళల్లో విఎఒలు నమ్మకాన్ని కలిగించి ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా పనిచేయాలన్నారు. చదువు రాని పొదుపు మహిళలకు అర్థమయ్యే రీతిలో పొదుపు లెక్కలు చెప్పాలన్నారు. శ్రీనిధి రికవరీకి సంబంధించి రూ. 25 లక్షల రూపాయల ఎన్‌పిఎలపై ఆయన ఆరా తీశారు. మండలంలోని 35 గ్రామ సంఘాలకు గాను మూడు గ్రామ సంఘాల నుంచి స్త్రీ నిధి రుణాల రికవరీ పెడింగ్‌లో ఉందన్నారు. దాన్ని వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రామాంజనేయులు, పశువైద్యాధికారి డాక్టర్ మల్లేశ్వరి, హౌసింగ్ ఎఇ కిషోర్ కుమార్, మండల సమైక్య అధ్యక్షురాలు పూసల గాయత్రి , విఒఎలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పీడీ అర్జున్ రావు

మద్యం అక్రమాలను అరికట్టాలి

బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

మద్యం విక్రయాలలో అక్రమాలు, అవకతవకలను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ఎక్సైజ్ శాఖ అధికారులతో కలెక్టర్ ఛాంబర్‌లో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాటు సారా ఉత్పత్తులను పూర్తిగా నిర్మూలి ంచాలన్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాలలో మద్యాన్ని అధిక ధరలు విక్రయించకుండా పర్యవేక్షించాలన్నారు.దుకాణాల నిర్వహణలో ప్రభుత్వం నిర్దేశించిన సమయాన్ని పాటించేలా చూడాలన్నారు. ప్రకాశం జిల్లా నుంచి 61, గుంటూరు జిల్లా నుంచి 47 దుకాణాలు కలిసి బాపట్ల జిల్లాలో మొత్తం 108 దుకాణాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 17 బార్లు ఉన్నాయని చెప్పారు. స్టూవర్టుపురం, వెదుళ్ళపల్లి, బేతంపూడి, దిండి, రామానగర్, నిజాంపట్నం ప్రాంతాలలో నాటు సారా అధికంగా తయారు చేస్తున్నట్లు తెలిపారు. నాటు సారా తయారు చేస్తున్న వారిపై పీడీ చట్టం కింద 14 కేసులు నమోదు కావడంపై సమీక్షించారు. పిడి చట్టం కింద కేసులు కావడంతో నాటు సారా అమ్మకాలు పూర్తిగా అరికట్టినట్లు అధికారులు కలెక్టర్ దష్టికి తెచ్చారు. నాటు సారా తయారీ, విక్రయాలను పూర్తిగా అరికడుతున్నామని తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయాలు జరగకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్. శ్రీధర్, ఎఎస్‌పి టి.మహేష్ బాబు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.విజయ, సెబ్ సహాయ సూపరింటెండెంట్ జి.నరసింహారావు, సిఐ సిహెచ్. శ్రీనివాసుమూర్తి ఎక్సైజ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

అంతా ప్రచారమే.. అభివృద్ధి లేదు..

ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్

ప్రజాశక్తి-రేపల్లె

వైసిపి పాలనలో ప్రచారం తప్ప అభివృద్ధి లేదని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ తెలిపారు. పట్టణంలోని ఎంసిఎ హాలులో టిడిపి నియోజకవర్గ స్థాయి విస్తత సమావేశం మంగళవారం నిర్వహించారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్టం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే టిడిపితోనే సాధ్యమని తెలిపారు. వైసిపి అరాచక పాలనతో అన్నివర్గాల ప్రజలు విసిగి పోయారన్నారు. గ్రామీణ రహదారులు అధ్వానంగా ఉన్నా పట్టించుకునే దిక్కులేరన్నారు. కూల్చివేతలతో పాలన ప్రారంభించిన జగన్ రెడ్డి రాష్ట్ర సమగ్రాభివద్ధిని కూడా కూల్చి వేశాడని ఆరోపించారు. 2019కి ముందు 4 శాతంగా ఉన్న నిరుద్యోగం నేడు 7 శాతానికి పెరిగినట్లు తెలిపారు. అబద్ధాలే అజెండాగా అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు ఉపాధి లేకుండా చేసి ఆంధ్రను మాదకద్రవ్యాలకు అడ్డాగా మార్చారని ధ్వజమెత్తారు. పేద అక్క చెల్లెమ్మలకు టిడ్కో ఇళ్లను ఉచితంగా ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగేళ్లుగా పట్టించుకోలేదని తెలిపారు. చెత్త పన్ను, నిత్యవసరాలు, విద్యుత్ ఛార్జీలు, పెట్రోల్, డీసీల్ ధరలు పెంచి పేదలపై పెను భారం మోపారన్నారు. కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశాడు. రాష్ట్రానికి రాజధాని, యువతకు ఉపాధి లేదన్నారు. పెట్టుబడులు కూడా లేకుండా పోయాయిని తెలిపారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్

రాష్ట్రాన్ని 40 సంవత్సరాలు వెనక్కు తీసుకెళ్లాడని విమర్శించారు. భవిష్యత్‌కు గ్యారంటీ ఇస్తూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోపై చర్చకు సిద్ధమాఅంటూ వైసీపీ వైసిపి శ్రేణులకు సవాల్ విసిరారు. మహాశక్తి ద్వారా మహిళలకు అద్భుతమైన మూడు పథకాలు ప్రకటించినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో సైకో ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి పంపటం తథ్యమని తెలిపారు.

ఓటమి భయంతో వైసిపి అక్రమాలకు, దౌర్జన్యాలకు పాల్పడుతుందన్నారు. టిడిపి అధికారంలోనికి వచ్చిన వెంటనే యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3000 నిరుద్యోగ భృతి అంది స్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకట సుబ్బయ్య, నియోజక వర్గ పరిశీలకులు టి. వీరాస్వామి, టిడిపి నాయకులు పంతాని మురళి ధర రావు, జి. శ్రీనివాసరావు, జివి.నాగేశ్వరరావు, కె.వెంకటేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, కె.రాము, వసుధ, డి.జయప్రద, వొంగరా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'కందుల'ను పరామర్శించిన ఎమ్మెల్యే అన్నా

ప్రజాశక్తి-మార్కాపురం

కందులను పరామర్శిస్తున్న అన్నా

మార్కాపురం నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గత నెలలో రోడ్డు ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన కోలు కుంటున్నారు. హైద రాబాద్లో ఉన్న కందుల నారాయణరెడ్డిని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు మంగళవారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

సోమరాజుపల్లిలో 'గడపగడపకూ..'

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండలంలోని సోమరాజుపల్లి పంచాయతీలోని మంగళవారం గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పాకల రోడ్డు, ఆవులవారిపాలెం, సోమరాజుపల్లి, రైల్వే గేటు, సాయినగర్ వరకు సాగింది. కొండెపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వరికూటి అశోక్బాబు హాజరయ్యి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్టా బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఇన్చార్జి వరికూటి అశోకబాబును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్రెడ్డి, యన్నాబత్తిన వెంకటేశ్వరరావు, డాక్టర్ యన్నాబత్తిన కార్తీక్, మాదాలశంకర్, కాళహస్తి వెంకటరెడ్డి, గాలి బుజ్జి, షేక్.సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత బ్లడ్ గ్రూప్ నిర్ధారణ

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా మార్కాపురం పట్టణంలోని శ్రావణి హాస్పిటల్ నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత రక్త గ్రూప్ నిర్ధారణ శిబిరం బుధవారం నిర్వహిస్తున్నట్లు రెడ్ క్రాస్ సొసైటీ మార్కాపురం బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఉచిత రక్త గ్రూప్ నిర్ధారణ శిబిరంలో పాల్గొనాలని, మీ రక్త గ్రూపు తెలుసుకోవాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ దగ్గర నుండి చాలా విషయాలలో రక్తం గ్రూప్ను తెలపాల్సి ఉంటుందన్నారు.

కౌలురైతులకు గుర్తింపు కార్డులివ్వాలి

ప్రజాశక్తి-దరిశి

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేసి.. రుణాలు ఇవ్వాలని దళిత బహుజన రిసోర్స్ ఏరియా కోఆర్డినేటరు జి.వెంకట్రావు అన్నారు. మంగళవారం తాళ్ళూరు తహశీల్దారు కార్యాలయం వద్ద దళితవాడలోని కౌలు రైతులతో ఆయన నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దారు కెవి ప్రసాద్కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో కె వెంకటేశ్వరు, వీరబ్రహ్మం, రైతులు పాల్గొన్నారు.

చోరీలు అరికట్టేందుకు పోలీసుల ప్రచారం

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు పట్టణంలో కొమరోలు ఎస్ఐ సుబ్బరాజు ఆధ్వర్యంలో సోమవారం రాత్రి పట్టణ ప్రజలకు దొంగతనాలు అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆటోతో మైక్ సెట్ ద్వారా వీధివీధిన ప్రచారం చేశారు. దొంగతనాలు అరికట్టేందుకు ప్రజలు ఏ విధంగా జాగ్రత్తలు పాటించాలో పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే తక్షణమే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ సుబ్బరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలి

ప్రజాశక్తి-దరిశి

3 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని దరిశి ఐసిడిఎస్ సిడిపిఒ సి హెచ్.భారతి అన్నారు. మంగళవారం స్థానిక తూర్పుపాలెంలో అంగన్వాడీ కేంద్రం నుండి మండల పరిషత్ కార్యాలయం వద్ద ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రవికుమార్, ఐటిసి ప్రథమ్ ఎస్ వెంకట్రావు, సూపర్వైజర్లు అనూరాధ, జ్యోతి, నాగమణి, సునీత, హేమలత, ఆనందలత, యశోద, అంగన్వాడీ కార్యకర్తలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

'శ్రీ ప్రతిభ' విద్యార్థుల సంచలన విజయాలు

అభినందించిన నల్లూరి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇంటర్ ఫలితాలలో శ్రీ ప్రతిభ విద్యార్థులు సంచలన ఫలితాలను సాధించినారు. జూనియర్ ఇంటర్ ఎంపిసిలో 470 మార్కులకు 465 మార్కులు నలుగురుకి 464 మార్కులు 12 మందికి, 463 మార్కులు ఏడుగురుకి, 462 మార్కులు 8 మందికి, 461 మార్కులు 8 మందికి, 460 మార్కులు 8 మంది సాధించారు. బైపిసిలో 440 మార్కులకు 433, 432, 432, 430 మార్కులు విద్యార్థులు అందుకున్నారు. నందికంటి వెంకట తరుణ్ కృష్ణ 465 మార్కులు, కళ్లగుంట పూజిత 465 మార్కులు, కసుకుర్తి ప్రతిమ 465 మార్కులు, దాసరి మమత 465 మార్కులు సాధించారు. బైపిసిలో తురిమెళ్ల దుర్గా ప్రసన్న 433 మార్కులు, చిన్నపురెడ్డి వైష్ణవి 432 మార్కులు, బత్తిన స్వాతి 432, కుంచాల మౌనిక 430 మార్కులు అందుకున్నారు. ఎఇసిలో నర్రా ప్రియ 477 మార్కులు సాధించారు. ఈ ఫలితాలను సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను శ్రీ ప్రతిభ విద్యాసంస్థల అధినేత నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సిఇఒ నల్లూరి జయప్రకాష్ నారాయణ్ ప్రత్యేకంగా అభినందించినారు. ఈ మార్కులు సాధించుటకు కృషి చేసిన అధ్యాపకులను అభినందించారు.

'శ్రీ హర్షిణి' విద్యార్థుల విజయకేతనం

అభినందించిన గోరంట్ల రవికుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలలో శ్రీ హర్షిణి జూనియర్ కళాశాల విద్యార్థినులు మంచి మార్కులు సాధించారు. ఎంబిసి విభాగంలో మంగల సౌమ్య 470కి 464 మార్కులతో మొదటి స్థానాన్ని, పిజ్జా బేగం, చప్పిడి స్ఫూర్తి, లాం శరణ్య 463 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించారు. బైపిసి విభాగంలో ఆవుల అర్చన, దేవరకొండ ప్రియాంక 440కి 430 మార్కులతో మొదటి స్థానాన్ని సాధించారు, ఎంఇసి విభాగంలో చీదెళ్ళ నిఖిల చాందిని 477/ 500కి 477 మార్కులతో మొదటి స్థానాన్ని సాధించారు. కళాశాల చదివిన విద్యార్థులలో460కి పైగా మార్కులు సాధించిన విద్యార్థినులు 12 మంది, 400 మార్కులకు పైగా 135 మంది అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులు, సహకరించిన అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

'ఉమామహేశ్వర' విద్యార్థులకు ఉత్తమ మార్కులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలలో ఉమా మహేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించినట్లు కళాశాల డైరెక్టర్ సి. మల్లేశ్వరరావు, సి.జయలక్ష్మి తెలిపారు. ఎంపిసి విభాగంలో 470 మార్కులకు వి.సాయి స్వర్ణ కౌశల్ 465 మార్కులు, ఎస్కె సమీరా 465 మార్కులు, పి.చైతన్య గుప్తా 463 మార్కులు, ఎం.వర్షిణి 463 మార్కులు, ఎం.వెంకట మమత 462 మార్కులు, ఎం.భవానీ 461 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో యు.అఖిల 440కి 429 మార్కులు, ఎల్.లక్ష్మి విష్ణు ప్రియ 420 మార్కులు సాధించారు. ఎంఇసి విభాగంలో కె. సాయి శృతి 500కి 490 మార్కులు, ఏ.తేజ శ్రీ 488 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు సహకరించిన అధ్యాపకులను కళాశాల డైరెక్టర్లు సి.మల్లేశ్వరరావు, సి.జయలక్ష్మి అభినందనలు తెలియజేశారు.

సప్లిమెంటరీలో 'కమలా' విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-మార్కాపురం

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ ఫలితాలలో మార్కాపురం లోని కమలా జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. అత్యుత్తమ మార్కులు సాధించారని ప్రిన్సిపల్ దేసు సుధాకర్ తెలిపారు.ఎంపిసి విభాగంలో ఎంపివిఎన్ హిమజ 470 మార్కులకు 464 మార్కులతో పట్టణంలో ప్రథమ స్థానం, పైడిమర్రి యశోధరణి 461, ఆవుల రాజేష్ 461 మార్కులు, బైపిసి విభాగంలో దూదేకుల ఆయేషా 440 మార్కులకు గాను 428 మార్కులతో పట్టణంలో ప్రథమ స్థానం, తేజస్విని, మల్లికార్జున నాయక్ 416 మార్కులు సాధించారని వివరించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాటు అందుకు కారణమైన అధ్యా పకులను ఆ కళాశాల అధినేతలు పెనుగొండ కేశవరావు, పెనుగొండ పవన్కుమార్లు అభినందించారు.

జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-దరిశి

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తాళ్ళూరు జడ్పిటిసి మారం వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఇఒ సుబ్బయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆయన జగనన్న కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ మెంబరు కరిముల్లా, గ్రామసర్పంచ్ చార్లెస్ సర్జన్, ఎంపిటిసి ప్రభుదాసు పాల్గొన్నారు.

సప్లిమెంటరీలో 'ఝాన్సీ' విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-దరిశి

స్థానిక ఝాన్సీ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థి డి.అనిత ఇంటర్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలలో ఎంపిసిలో 470కు 460 మార్కులు సాధించి దరిశి టౌన్ఫస్ట్గా నిలిచింది. పలువురు విద్యార్థులను యాజ మాన్యం అభినందించారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కోటిరెడ్డి, ప్రెసిడెంట్ ఝాన్సీ, ప్రిన్సిపల్ శివశంకర్, ఎఓ శ్రీనివాసరెడ్డి, అధ్యాపకబృందం విద్యార్థులను అభినందించారు.

ఎండలతో జనం బెంబేలు

ప్రజాశక్తి-పీసీపల్లి

సాయంత్రం 6:30 గంటలు దాటినప్పటికీ ఉష్ణోగ్రత తగ్గడం లేదు. ఉదయం ఆరు గంటలకే సూర్యుడు భగభగలు వెదజల్లుతున్నాడు. సాయంత్రం 6:30 గంటలు దాటినప్పటికీ 40డిగ్రీ సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత తగ్గడం లేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం ప్రారంభంలోనే 29 డిగ్రీ సెంగ్రేడ్ ఉష్ణోగ్రతతో ప్రారంభమైన ఎండలు 10గంటలకు 41 డిగ్రీ సెంగ్రేడ్కు చేరింది. సాయంత్రం 6:30గంటలకు 40 డిగ్రీ సెంగ్రేడ్ ఉష్ణోగ్రత మంగళవారం ఉంది. ఈ విధంగా రోజు ఎండల తీవ్రత అధికంగా ఉంది. అందువలన పశువులను మేపుకొనేవారు, బేల్దారి మేస్త్రీలు, ఎండలోని పనులకు వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మిరప కోతలు చివరి దశకు రావడంతో కూలీ ఎంత ఇచ్చినప్పటికీ ఎండలో మధ్యాహ్నం వరకు చేసేందుకే తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. తప్పని పరిస్థితుల్లో మేకలు, గొర్రెల పోషకులు పొలాలకు వెళ్తున్నారు.

పశువులను ఇంట్లోనే ఉంచుతున్నా..

కరణం నరసయ్య, పెదఒలమడుగు

నాకు చిన్న, పెద్ద గేదెలు మొత్తం 10 ఉన్నాయి. వీటికి తోడు 2 మేక పిల్లలు కూడా ఉన్నాయి. నా ఆదాయ వనరు కేవలం పశువుల పెంపకమే. పశువులు తాగేందుకు నీరు లేకపోవడం వలన గేదెలు కూడా ఒరిగి రిస్తూ ఇబ్బంది పడుతున్నాయి. గత పది రోజులుగా పశు వులను పొలాలకు తీసుకెళ్లకుండా ఇంటి వద్దే ఉంచాను.

'ఉపాధి' కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలి..

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల

ప్రజాశక్తి-టంగుటూరు

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ఇవ్వాల్సిన వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. మంగళ వారం మండలంలోని జయవరం గ్రామం లో ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న ప్రాంతంలో వ్యకాస నాయకులు పర్యటించి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూలీలు తాము 6 వారాలుగా పనిచేస్తున్నా వేతనాలు ఇంకా అందలేదని, చేసిన పనికి డబ్బులు ఇవ్వక పోతే ఏం తిని బ్రతకాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఇంటి నుండి తెచ్చు కున్న మంచినీళ్లు ఎండ తాకిడికి కాగిపోతు న్నాయని, అవి తాగితే విరోచనాలు అవుతున్నాయని తెలిపారు. తమ శక్తినంతా కూడగట్టుకుని పని చేసినా ప్రభుత్వం నిర్ణయించిన వేతనం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొలతలు తగ్గించాలని, కనీస వేతనం పెంచాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఆంజ నేయులు మాట్లాడుతూ కరువు కాలంలో కష్టజీవుల కడుపు నింపేందుకు వచ్చిన ఉపాధి హామీ చట్టం కేంద్ర ప్రభుత్వం చేసిన మార్పుల ఫలితంగా పేదలకు దూరమవుతుందన్నారు. పనిచేసిన కూలీల కు రెండు వారాలకు ఒకసారి వేతనాలు ఇవ్వాలని, ఆలస్యం అయితే వడ్డీతో కలిపి ఇవ్వాలని ఉపాధి హామీ చట్టం చెబుతున్నా అమలు కాకపోవడంపై వారు ఆవేదన చెందారు. పెరుగుతున్న ధరలకు అను గుణంగా కనీస వేతనం 600 నిర్ణయిం చాలని డిమాండ్ చేశారు. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ, కర్ణాటక లలో కనీస వేతనం 350 కూలీలకు దక్కుతున్నదని, మన రాష్ట్రంలో కనీస వేత నం 272 వున్నా, కూలీలకు అందుతున్నది కేవలం 200 లోపే అన్నారు. కనీస వేతనం అందక పోవడంతో పాటు, ఇప్పటివరకు ప్రభుత్వం కల్పించిన మౌలిక వసతులు మొత్తం మోడీ ప్రభుత్వం రద్దు చేసినందున ఉపాధి పని కూలీలకు భారంగా మారిందని ఆయన అన్నారు. ఉపాధిని నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభు త్వం చేస్తున్న కుట్రలను ప్రతిఘటించాలని కంకణాల ఆంజనేయులు పిలుపునిచ్చారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వి. మోజెస్ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా మండిపోతున్నాయని, వడదెబ్బకు ప్రతిరోజు ఉపాధి కూలీలు తమ శక్తిని కోల్పోవడంతో ఎండ తాకిడిని తట్టుకునేందుకు టెంట్లు ఏర్పాటు చేయాలని కోరారు. పని ప్రదేశంలో ప్రాథమిక చికిత్సకు వైద్య సదుపాయం అందుబాటులో ఉంచాలని, మజ్జిగ, ఓఆర్ఎస్ లాంటివి వారికి అందించాలని కోరారు. తమ సమస్యల పరిష్కారానికి కూలీలు సంఘటితం కావాలని ఉపాధి కార్మికులకు మోజెస్ పిలుపునిచ్చారు.

గొడుగులు అందజేస్తున్న దృశ్యం

మెప్మా సిబ్బందికి గొడుగులు అందజేత

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక మెప్మా సిబ్బందికి అభయకళారాధన అధ్యక్షులు మద్దాళి మాధవరావు గొడుగులు అందజేశారు. మంగళవారం స్థానిక మెప్మా కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యాలయంలో కార్యాలయానికి మినరల్ వాటర్ బబుల్సును, సిబ్బందికి గొడుగులు అందజేశారు. కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్టు డైరక్టర్ తేళ్ల రవికుమార్ మాట్లాడారు. ఈ సంధర్భంగా మాధవరావును సత్కరించారు. కార్యక్రమంలో మెప్మా మేనేజర్ సంపత్‌కుమార్, పట్టణ సమైఖ్య అధ్యక్షురాలు డి.అంజమ్మ, మెప్మా సిబ్బంది ఆలూరి చిరంజీవి, ఆర్పీలు పాల్గొన్నారు.

ఆక్రమణదారులకు నోటీసులివ్వండి

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలో కాశినాయన నీటి కుంట ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ విజయకుమారి మున్సిపల్ కమిషనర్ వై.రామకష్ణయ్యను కోరారు. సోమవారం పట్టణంలోని ప్రజా ఉపయోగకరమైన కాశినాయన నీటికుంటను ఆమె పరిశీలించారు. కాశినాయన నీటి కుంట ఆక్రమణదారులందరికీ నోటీసులివ్వాలని అన్నారు. కాశినాయన కుంట విస్తీర్ణం 7 ఎకరాల 66 సెంట్లు ఉండగా సుమారు సగానికి పైగా ఆక్రమణకు గురియైనట్లు గుర్తించారు. కార్యక్రమంలో వీఆర్‌ఓలు వైపీ రంగయ్య, వెంకట రామయ్య పాల్గొన్నారు.

జి-20 దేశాలకు భారత్ దిక్సూచి

ప్రజాశక్తి-మార్కాపురం

జి-20 దేశాలకు భారతదేశం దిక్సూచి లాంటిదని నవోదయ విద్యాలయ-2 ప్రిన్సిపల్ బిఇ ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. 107 వసంతాల సుదీర్ఘ చరిత్ర కలిగిన మార్కాపురంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల వేదికగా... ప్రధానోపాధ్యాయులు ఎం.చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జవహర్ నవోదయ విద్యాలయ ఆధ్వర్యంలో జి-20 దేశాల సమాఖ్యపై 'జనభాగ్ దారి' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నవోదయ ప్రిన్సిపల్ ప్రసన్నకుమార్ మాట్లాడారు. సమావేశంలో నవోదయ వైస్ ప్రిన్సిపల్ గణపతి, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎన్.వెంకటేశ్వర్లు, వి.పిచ్చిరావు, ఎస్.బాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలపై తల్లులకు అవగాహన

ప్రజాశక్తి-పొదిలి

అంగన్‌వాడీ కేంద్రాలకు తమ పిల్లలను పంపడం ద్వారా వారి ఎదుగుదలకు సహకరించాలని సిడిపిఒ సుధామారుతి అన్నారు. మంగళవారం పట్టణంలోని తూర్పుపాలెం, దాసరి వీధిలోని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే మరియు ప్రీ స్కూల్ విద్యావిధానాల గురించి వివరించారు.

బస్సులకు ఫిట్‌నెస్ తప్పనిసరి

ప్రజాశక్తి-దరిశి

ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు బస్సులు ఫిట్‌నెస్ కలిగి ఉండేలా చూసుకోవాలని, అనుభవమైన డ్రైవర్లను పెట్టుకోవాలని స్థానిక మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ సూచించారు. మంగళవారం స్థానిక రవాణశాఖ కార్యాలయం వద్ద ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను తీసుకెళ్ళే బస్సులపై ప్రత్యేకంగా తనిఖీలు చేశారు. కార్యక్రమంలో బస్సుల యాజమానులు పాల్గొన్నారు.

రైతులు డ్రోన్ సర్వేకు సహకరించాలి

ప్రజాశక్తి-దరిశి

రైతులు డ్రోన్ సర్వేకు సహకరించాలని తాళ్లూరు జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం తాళ్లూరు తహశీల్దారు కార్యాలయంలో డ్రోన్ సర్వేపై రెవెన్యూ సిబ్బంది అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహశీల్దారు కెవి ప్రసాద్, డిటి ప్రశాంత్, మండల సర్వేయర్, విఆర్‌ఒ, సర్పంచ్ చార్లెస్ సర్జన్, ఎంటిపిసి ప్రభుదాసు, విజిలెన్స్ కమిటి సభ్యులు అనీల్‌రెడ్డి, రెవిన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల కోసం బస్సులు నడపాలని ధర్నా

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మండలంలోని మిట్టమీదపల్లి గ్రామంలో గల ఎపి మోడల్ స్కూల్‌కు, పెద్దారవీడు మండలంలోని రాజంపల్లి వద్దగల కేంద్రీయ విద్యాలయానికి ఆర్టీసి బస్సులను విద్యార్థుల కోసం నడపాలని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు సిపిఎం సీనియర్ నాయకులు గాలి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌టిసి డిపో ఎదుట మంగళవారం ధర్నా చేపట్టారు. ఆర్‌టిసి డిపో మేనేజర్ ఎఎస్ నరసింహులు అక్కడకు చేరుకున్నారు. గాలి వెంకటరామిరెడ్డి, అక్కడి ఆందోళనకారులతో మాట్లాడారు. ముందుగా ఎపి మోడల్ స్కూల్ గల మిట్టమీదపల్లికి

డిపో మేనేజర్‌తో మాట్లాడుతున్న గాలి వెంకటరామిరెడ్డి

బుధవారం నుంచి బస్సు నడుపుతామని చెప్పారు. కేంద్రీయ విద్యాలయానికి విద్యార్థుల పాస్‌లు పెరిగినట్లయితే బస్సు నడుపుతామన్నారు.

16న శంకర కంటి వైద్యశాలలో ఆపరేషన్లు

ప్రజాశక్తి-పొదిలి

ఈ నెల 16న గుంటూరు శంకర కంటి వైద్యశాల ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ఆర్ అవ్వా-తాత కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి శుక్లముల శస్త్రచికిత్సల నిమిత్తం దరఖాస్తు చేసుకోవాలని ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ టి.సుష్మ ఒక ప్రకటనలో తెలిపారు. 60 సంవత్సరాలు పై బడిన పొదిలి మండల మరియు పరిసర ప్రాంత ప్రజలు శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరరణలో హజరై తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఆపరేషన్‌కు అర్హులైన వారిని ఉచితంగా గుంటూరు తీసుకెళ్లి శస్త్రచికిత్స అనంతరం తిరిగి పొదిలికి తీసుకొచ్చి వదిలి పెడతారన్నారు. అవసరమైన వారు క్యాంపునకు వచ్చే సమయంలో ఆధార్‌కార్డు జిరాక్స్, రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, ఓటరు కార్డుల జిరాక్స్‌లతో పాటు ఫోన్ నెంబర్‌ను తీసుకురావాలన్నారు.

'శ్రీ సరస్వతి' విద్యార్థుల విజయ దుందుభి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలలో శ్రీ సరస్వతి విద్యా సంస్థల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షా ఫలితాలలో 470 మార్కులకు 466 మార్కులతో ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకులు సాధించారు. కె. సాయికిరణ్ 470కి 466 మార్కులు, ఎస్. సాహిత్య 466 మార్కులు, పి. కష్ణ కుమారి 466 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకులు అందుకున్నారు. వి.జెనీలియా 440కి 433 మార్కులు సాధించి జిల్లా మొదటి ర్యాంకు సాధించారు. 470కి 466 మార్కులు ముగ్గురు విద్యార్థులు, 465 మార్కులకు పైగా 10 మంది, 464 మార్కులకు పైగా 14 మంది సాధించారు. 460 మార్కులకు పైగా 57 మంది, 450కి పైగా 157 మంది విద్యార్థులు సాధించారు. బైపిసి విభాగంలో 440కి 430కి పైగా ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయిలోఅత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఈ

అభినందించిన కళాశాల యాజమాన్యం

విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులను శ్రీ సరస్వతీ విద్యాసంస్థల ఛైర్మన్, కరస్పాండెంట్ ఆవుల వెంకట రమణారెడ్డి అభినందించారు. ఈ ఫలితాలు సాధించుటకు కషిచేసిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ఆవుల గణేష్ రెడ్డి, ఆవుల గంగా శంకర రెడ్డి, సిఇఒ సురేష్, డీన్స్, ప్రిన్సిపల్స్, ఏఒలు పాల్గొన్నారు.

పొదిలి ప్రజల దాహార్తి తీరేదెలా.?

10 రోజులకు ఒక్కసారీ సరిగ్గా మంచినీరు ఇవ్వలేని దుస్థితి..

ప్రజాశక్తి-పొదిలి

గత ఎన్నికలకు ఆరునెలల ముందు ప్రతిపక్ష నాయకుడి హోదాలో పాదయాత్ర చేస్తూ పొదిలికి వచ్చిన ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పొదిలి చెరువులను సాగర్ నీటితో నింపి ఈ మండల ప్రజల దాహార్తి తీరుస్తానని చిన్నబస్టాండ్ సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో హామీ ఇచ్చారు. ఆయన ఇచ్చిన హామీకి ఐదు వసంతాలు పూర్తవుతున్నా.. నేటికీ పనులు ప్రారంభం కాలేదు. ఈ ఏడాది వేసవిలో ఎండలు మండాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాలు ట్యాంకర్లతో ప్రజల దాహార్తి తీర్చిన నాయకులు బిల్లులు వస్తాయో, రావో అనే అయోమయంలో అప్పలపాలై.. వాటిని నిలిపి వేశారు. దీంతో పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో ప్రజలు ఈ వేసవిలో మంచినీటి ఎద్దడిని ఎదుర్కొన్నారు. దీనికితోడు వారానికి రెండు, మూడు రోజులు సరఫరా అయ్యే సాగర్ మంచి నీరు కూడా రెగ్యులర్‌గా రాక పట్టణ ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఎండలు మండుతున్న ఈ సమయంలోనే దాదాపు రెండు మూడు నెలలుగా పట్టణంలో సాగర్ మంచినీటి సరఫరా అస్తవ్యస్తంగా మారింది. ప్రతి రెండు మూడు రోజులకు ఒకసారి ఇవ్వాల్సిన సాగర్ మంచినీరు ఇటీవల 10-12 రోజులకు కూడా సరిగా రావడం లేదని ప్రజలు వాపోతున్నారు. వాడుక నీరుకు ట్యాంకర్లు లేక, గొంతు తడిపే సాగర్ మంచినీరు రాక టైలర్స్ కాలనీ, విరాట్‌నగర్ ప్రాంతాల ప్రజలు ఇటీవల రాస్తారోకో చేశారు. అప్పటికప్పుడు

సాగర్ నీటి కోసం ప్రజల తిప్పలు

అధికారులు మొక్కుబడిగా ఇచ్చిన హామీలతో ప్రజలు శాంతించినా నీటి ఎద్దడి ప్రజలను ఇబ్బంది పెడుతోంది.

పట్టణంలో మేజర్ పంచాయతీ నుండి నగర పంచాయతీగా మారిన తరువాత మంచినీటి సరఫరావ్యవస్థ మరింత చతికల పడింది. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్ఏపి పథకం ద్వారా సాగర్ మంచినీరు అందేంచే కాంట్రాక్టర్‌లు ప్రజల దాహర్తి తీర్చడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. నగర పంచాయతీలో పెరిగిన జనాభాకు అదనంగా పైపులైన్‌లు వేసిన అధికారులు నీటి సరఫరాను మెరుగుపరడంలో శ్రద్ధ చూపడం లేదంటున్నారు. సుమారు 30-40 సంవత్సరాల క్రితం అప్పటి జనాభాకు సరిపడా వేసిన పైపులైన్‌లు కాలం చెల్లిపోయాయి. అవి తరచూ పగిలిపోతూ మరమ్మత్తులకు గురికావడంతో పాటు సరిపడా నీటిని ప్రజలకు అందించేందుకు చర్యలు తీసుకోకపోవడంతో మంచినీటి సమస్యపై పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

అంబేద్కర్ విగ్రహం చుట్టూ..

గోడ ధ్వంసం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ధ్వంసమైన గోడ

పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి చుట్టూ నిర్మించిన కాంపౌండ్ గోడను ధ్వంసం చేసిన వాహనదారుడిపై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యూత్ సభ్యులు డిమాండ్ చేశారు. యర్రగొండపాలెం పట్టణానికి అంబేద్కర్ సెంటర్‌గా పిలవబడే నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉన్న కాంపౌండ్ గోడను గుర్తు తెలియని వాహనదారులు తన వాహనంతో కొట్టి ధ్వంసం చేసినట్లు వాపోయారు. 565 జాతీయ రహదారి వేసే సమయంలో కూడా కాంపౌండ్ గోడను కదిలించని విషయాన్ని వారు గుర్తు చేశారు. అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉన్న కాంపౌండ్ గోడను వాహనంతో గుద్ది కూల్చడంలో గల ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఆ దుండగుల్ని అదుపులోకి తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే కాంపౌండ్ గోడను యధావిధిగా నిర్మించాలని తెలిపారు. లేకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు తూమాటి చెన్నకేశవులు, గుంటి రాము, గుంటి అశోక్, తూమాటి చెన్నకేశవరావు, మెడబలిమి విజయ రాంబాబు, తూమాటి అభి తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం ఏవోగా శేషారెడ్డి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలం వ్యవసాయ అధికారిగా కెవి.శేషారెడ్డి మంగళవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గత మూడు సంవత్సరాలుగా సింగరాయకొండ మండల వ్యవసాయ అధికారిగా పని చేస్తూ ప్రస్తుతం జరిగిన బదిలీల్లో మండల వ్యవసాయ అధికారిగా యర్రగొండపాలెం వచ్చారు. గత మూడు సంవత్సరాలుగా ఇక్కడ మండల వ్యవసాయ అధికారిగా పనిచేసిన పి పెద్ద వెంకటేశ్వర్లు పల్నాడు జిల్లాలోని అచ్చంపేట మండలానికి బదిలీపై వెళ్లారు.

'పేస్' విద్యార్థి ప్రతిభ..

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి ఎన్ పి టీఈఎల్ సంస్థ నిర్వహించిన సర్వేలో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ పీటీఈఎల్ సంస్థ నిర్వహించిన సర్వేలో బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థి కొప్పుల ప్రసన్నకుమార్ ఉత్తమ ప్రతిభ కనబరచి బిలీవర్స్, డిస్ ప్లే స్టార్ సర్టిఫికెట్లు దక్కించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జీవీకే మూర్తి, సివిల్ విభాగాధిపతి గోపు గణేష్ నాయుడు, స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ ఆర్ వీరాంజనేయులు, కళాశాల అధ్యాపక సిబ్బంది, తదితరులు కొప్పుల ప్రసన్నకుమార్‌కు అభినందనలు తెలియజేశారు.

విద్యాదీవెన కిట్ అందజేస్తున్న దృశ్యం

విద్యాదీవెన కిట్లు అందజేత

ప్రజాశక్తి-కనిగిరి

ఉత్తమ ఫలితాల సాధనతో ఉన్నత స్థానాలను అలంకరించాలని కనిగిరి ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వివి రమణయ్య, ఎస్ఎంసీ ఛైర్మన్ గోపిశెట్టి బాలచెన్నారావు తెలియజేశారు. మంగళవారం పాఠశాలలో విద్యార్థులకు జేవికే కిట్‌లను వారు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, వెంకట్రావ్, రమేష్, రవి పాల్గొన్నారు.

చేనేతల ధర్నాను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

చేనేత కార్మికుల న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నాయని చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్లు గొట్టిముక్కల బాలాజీ, మురుగుడు సత్యనారాయణ, మత్రివాడ వెంకట్రావు తెలిపారు. చేనేత కార్మికుల న్యాయబద్ధమైన సమస్యలు పరిష్కారానికై జిల్లా కలెక్టరేట్‌ల వద్ద ధర్నా పిలుపులో భాగంగా చెరుకుపల్లిలో మంగళవారం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేతలకు రాష్ట్ర

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రభుత్వం రూ. 200 కోట్లు, కేంద్ర ప్రభుత్వం 200 కోట్లు మాత్రమే విడుదల చేసి కార్మికుల పట్ల నిర్లక్ష్య పూరిత ధోరణి ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. సబ్సిడీ నూలు ఇచ్చే పాత విధానాన్ని కొనసాగించాలన్నారు. నేతన్న నేస్తం పథకాన్ని కొంతమందికి విడుదల చేస్తూ, చేనేత ఉప వత్తుల వారికి నేతన్న నేస్తం పథకాన్ని వర్తింప చేయకపోవడం తగదన్నారు. పథకాన్ని అందరికీ వర్తింపజేయాలలన్నారు.ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు దొంతు శ్రీనివాసరావు, కౌతరపు రామకష్ణ, వెంకటరమణ పాల్గొన్నారు.

గృహాలు నిర్మించుకోని

లబ్ధిదారులకు నోటీసులు : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-భట్టిప్రోలు

జాబితాను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

జగనన్న కాలనీ లేఅవుట్లలో గహాలు నిర్మించుకోని లబ్ధిదారులు జాబితాను సిద్ధం చేసి నోటీసులు జారీ చేయాలని రేపల్లె ఆర్‌డిఒ జగన్నాథం పార్థసారధి అధి కారులను ఆదేశించారు. మండల పరిధిలోని ఐలవరం గ్రామంలో నున్న జగనన్న లేఔట్‌లను మంగళవారం పరిశీలి ంచారు. అనంతరం మండల,గ్రామ స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ గ్రామంలో ఐదు లేఅవుట్లలో సుమారు 210 మందికి పట్టాలు మంజూరు చేసినట్లు తెలిపారు. అందులో ఇంకా 110 మంది ఇంకా గహ నిర్మాణాలు చేపట్టలేదని తెలిపారు. వారు ఎందుకు గృహాలు నిర్మించుకోలేదో పరిశీలించి ముందుగా వారి నోటీసులు జారీ జేయాలన్నారు. అప్పటికీ గృహాలు నిర్మించుకోక పోతే వారి పట్టాను రద్దు చేసి మరొకరికి కేటాయించనున్నట్లు తెలిపారు. ఎల్‌-3లో లేఅవుట్‌లో 20 మంది ఎస్‌టి కుంటుంబాల వారు ఉన్నట్లు తెలిపారు. వారికి పంచాయతీ సర్పంచి, అధికారులు అవసగాహన కల్పించి డ్వాక్రా గ్రూప్‌లో చేర్పించి రుణాలు మంజూరు చేసి గృహ నిర్మాణాలు చేపట్టేవిధంగా చూడాలని సూచించారు. ఎల్‌- 4,5లో బిసిలు ఉన్నారని వారు కూడా నిర్మాణాలు చేపట్టిక పోతే ఎలా అంటూ తక్షణం చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దారు శ్రావణ్ కుమార్, ఎంపిడిఒ చంద్రశేఖర్,ఆర్‌ఐ శివరామకష్ణ ,కార్యదర్శి రమాదేవి, హౌసింగ్, పిఆర్ ఎఇలు సౌమ్య, రామచంద్రరావు,సర్పంచి మాచర్ల కొటేశ్వరరావు, విఆర్‌ఒలు గ్రేసమ్మ,రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కొనకనమిట్ల

ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే

పేదల సంక్షేమానికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని వాగుమడుగు సచివాలయం పరిధిలోని రేగడపల్లి, బోడపాడు, గనివానిపాడు గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడపగడపకూ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అదేవిధంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పేదల సంక్షేమం అనే పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, సర్పంచులు పాలూరి లక్ష్మీ వెంకటేశ్వర్లు, బూదాల జోసఫ్ కమలాకర్ రావు, ఎంపిటిసి చెన్న బోయిన కృష్ణవేణి, ఎంపిపి మురళి కష్ణ, జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుక ొండలు, వైసిపి మండల కన్వీనర్ మోర శంకర్‌రెడ్డి, ఎంపిడిఒ అద్దంకి శ్రీనివాసమూర్తి, మాజీ ఎంపిపి రామనారాయణరెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ ఎస్సీసెల్ నాయకులు చిరుగూరి కోటేశ్వరరావు, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు బూదాల థామస్, రేగడపల్లి సింగిల్‌విండో అధ్యక్షుడు కామసాని వెంకటేశ్వరరెడ్డి, ఎపిఎం కె.గోపాలకృష్ణారెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గ్రామ అధ్యక్షులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గహసారథులు పాల్గొన్నారు.

శ్రీ గౌతమి విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని శ్రీ గౌతమి జూనియర్ కళాశాలలో చదువుతున్న షేక్ యాస్మిన్ ఇటీవల ఇంటర్ బెటర్‌మెంట్ పరీక్షలు రాసింది. ఫలితాలు మంగళవారం వెలువడ్డాయి. ఆ ఫలితాల్లో షేక్ యాస్మిన్ రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు కైవసం చేసుకుంది. ఇంటర్మీడియెట్ ఎంపిసి గ్రూపులో 460 మార్కులతో రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు ను సాధించింది. ఈ సందర్భంగా శ్రీ గౌతమి విద్యా సంస్థల చైర్మన్ కనుమర్ల గుండారెడ్డి మూడో ర్యాంకు సాధించిన యాస్మిన్‌ను అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ గుంటక త్రిపురారెడ్డి, అధ్యాపక బృందం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు.

పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - కొల్లూరు

ప్రస్తుత సీజన్‌లో గేదెలకు సోకే ప్రాణాంతకమైన వ్యాధుల్లో గొంతు వాపువ్యాధి లేదా గురక వ్యాధి ప్రమాదకరమైందని పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. గేదెలు, తెల్ల పశవులు, మేకలు, గొర్రెలు, గాడిదలకు ఈవ్యాధి సోకే ప్రమాదం ఉందన్నారు. పాచురెల్ల మల్టో సీడా లేక పాచు రెల్లా హిమ వైడకా అనే బ్యాక్టీరియా వల్ల ఈ వ్యాధి సోకు తుందన్నారు. తెల్ల పశువుల్లో కంటే గేదెలకు ఈ వ్యాధి వల్ల ప్రాణనష్టం ఎక్కువ ఉంటుదన్నారు.పశువులు అనార్యోగానికి గురైతే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. పశువుల సోకే వ్యాధుల పట్ల పోషకులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ శ్రీనివాసరావ తెలిపారు.

సంస్కృత భాషకు ఎంతో ప్రాచుర్యం

సృజనసంస్థ అధ్యక్షుడు గాడేపల్లి దివాకరదత్తు

ప్రజాశక్తి-అద్దంకి

సంస్కృత భాష లక్షల సంవత్సరాల నుంచి ప్రాచుర్యంలో ఉందని సృజనసంస్థ అధ్యక్షుడు గాడేపల్లి దివాకరదత్తు తెలిపారు. సంస్కృతం ప్రాచీన భాష, సంస్కారభాష ముగింపు సభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దివాకదత్తు మాట్లాడుతూ మనం తెలుగు భాషను రెండు వేల సంవత్సరాల నుంచి మాట్లాడుతున్నట్లు తెలిపారు. విదేశీయుల పాలన వల్ల సంస్కృతం కొంత దూరమైందనే మాట వాస్తవమే నని తెలిపారు. ప్రాచీన కాలంలో సంస్కృతం నేర్చుకున్న వారిని పండితులు, విద్వాంసులుగా భావించేవారని తెలిపారు. సంస్కృత భారతి ద్వారా విద్యార్థులు 9 రోజుల్లోనే చక్కగా సంస్కృతంలో సంభాషిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ మిత్రులతో సంస్కృతంలో సంభాషిం చాలన్నారు. సంస్కృతంలో శిక్షణ ఇస్తున్న రామారావు,ప్రసన్న లక్ష్మి అభినందన నీయులన్నారు. శిక్షణాశిబిరం ఏర్పాటు చేసేందుకు కృషిచేసిన పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తికి ధన్యవాదాలు . ఈ కార్యక్రమంలో శిక్షకులు వై.రామారావు,ప్రసన్న లక్ష్మి, డివిఎం.సత్యనారాయణ, పాలపర్తి జ్యోతిష్మతి, తాళ్ళూరి వేణు, తాళ్ళూరి మౌనిక, చుండూరి నీహారిక, మురళీ సుధాకరరావు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపై చర్యలు లేవీ?

టిడిపి రాష్ట్ర కార్యదర్శి తునుగుంట్ల సాయిబాబా

ప్రజాశక్తి–భట్టిప్రోలు

ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించిన అమిత్‌షా ఎపిలో అవినీతి మయంగా ఉందని చెప్పారని, అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తునుగుంట్ల సాయి బాబా ప్రశ్నించారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సాయిబాబా మాట్లాడారు. విశాఖ పర్యటనలో జగన్మోహన్ రెడ్డి పాలనలో లక్ష కోట్ల అవినీతి తప్ప అభివద్ధి శూన్యమని కేంద్రమంత్రి అమిత్‌షా చెప్పటాన్ని రాష్ట్ర ప్రజలు గమ నించాలన్నారు.లక్ష కోట్ల అవినీతి జరిగిందని చెప్పిన కేంద్రం ఆ మేరకు ఎందుకు దర్యాప్తు చేయించలేదని ఆయన ప్రశ్నించారు. ముఖ్య మంత్రి జగ న్మోహన్ రెడ్డి చేపట్టే అప్రజాస్వామిక చర్యలను ఒక్కసారైనా కేంద్రం ప్రశ్నించిందా అని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమ యంలో ఇలాంటి వ్యాఖ్యలకు విలు వుండదన్నారు. అవినీతిపై తక్షణం కేంద్రం స్పందించి దర్యాప్తు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశాడు.

నాగండ్లలో నేత్రదానం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

రాజమ్మ (ఫైల్)

మండల పరిధిలోని నాగండ్ల గ్రామంలో రోటరీ ఆధ్వర్యంలో 503 వ నేత్రదానం జరిగింది. గ్రామానికి చెందిన నూతలపాటి రాజమ్మ (82) మృతి చెందింది. కుటుంబ సభ్యులు ఆమె నేత్రదానం చేసేందుకు ముందుకొచ్చారు. రోటరీ అవయవదాన సభ్యులు సోమేపల్లి రామ్మోహన్‌రావు, జెట్టి వెంకటేశ్వర్లుకు సమాచారం అందించారు. గుంటూరు శంకర కంటి వైద్యులు మయూరి, జయ నాగండ్ల వచ్చి రాజమ్మ కార్నియాలు సేకరిచారు. నేత్రదానికి సహకురించిన రాజమ్మ కుటుంబ సభ్యులను రోటరీ క్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ అధ్యక్ష, కార్యదర్శులు భవనం అంజిరెడ్డి, కరి కమలేశ్వరరావు అభినందించారు.

జగనన్న విద్యాకానుక పంపిణీ

ప్రజాశక్తి-సంతమాగులూరు

జగనన్న విద్యాకానుక, అమ్మ ఒడి పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని ఎంఇఒ వేమవరపు కోటేశ్వరరావు, ఎపి బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యురాలు బత్తుల పద్మావతి తెలిపారు. మండల పరిధిలోని ఏల్చూరు గ్రామంలోని ముస్లిం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు జగనన్న గోరుముద్దను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చోరీల నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి- కొమరోలు

చోరీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సుబ్బరాజు తెలిపారు. చోరీల నియంత్రణపై అవగాహన కల్పిస్తూ మైక్ ద్వారా మంగళవారం వీధుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చోరీలను అరికట్టేందుకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆరుబయట నిద్రించేవారు ఒంటిమీద బంగారు ఆభరణాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దూరప్రాంతాలకు వెళ్లే గహ యజ మానులు స్థానిక పోలీస్ స్టేషన్, తమ బంధువులకు సమాచారం అందించాలన్నారు. దూరప్రాంతాలకు వెళ్లే గహ యజమానులు ఇంటిలో నగదు, విలువైన వస్తువులు ఉంచరాదని తెలిపారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

శంకుస్థాపలో ఆళ్ల రవీంద్రారెడ్డి

గృహ నిర్మాణాలకు శంకుస్థాపన

కొత్తపట్నం : మండల పరిధిలోని ఈతముక్కల గ్రామంలో జగనన్న కాలనీ లేఅవుట్‌లో గృహ నిర్మాణాలకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా అగ్రికల్చర్ అడ్వైస్ రిపోర్టు చైర్మన్ ఆళ్ల రవీంద్రా రెడ్డి మాట్లాడుతూ జగనన్న కాలనీ లేఅవుట్లలో పట్టాలు పొందిన లబ్ధిదారులు గృహాలు నిర్మించుకొని జగనన్న కలను సాకారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ నాంచార్లు, వర్క్ఇన్‌స్పెక్టర్ వర్క్ చింపిరయ్య, పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, పుల్లయ్య ,యశ్వంత్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నిరాశాజనకంగా ఫలితాలు

- తగ్గిన ఉత్తీర్ణతా శాతం - ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలలో నిరాజనక ఫలితాలు నమోదయ్యాయి. మొదటి, ద్వితీయ సంవత్సరాలలో తక్కువ స్థాయిలో విద్యార్థులు పాస్ కావటం గమనార్హం. మొదటి సంవత్సరం 29.72 ఉత్తీర్ణతా శాతం, ద్వితీయ సంవత్సరంలో 35.52 శాతం ఉత్తీర్ణత అందుకోవటం విశేషం. ఒకేషనల్ విద్యార్థులు మాత్రం కాస్త మెరుగైన ఉత్తీర్ణతను అందుకున్నారు. మొదటి సంవత్సరం సాధారణ విద్యార్థులు 11,023 మంది పరీక్ష రాయగా 3276 మంది మాత్రమే ఉత్తీర్ణులై 29.72 శాతం ఉత్తీర్ణతను సాధించారు. ఒకేషనల్ విద్యార్థులు 1286 మంది పరీక్షకు హాజరు కాగా 550 మంది ఉత్తీర్ణులై 42.77 శాతం ఉత్తీర్ణతను అందుకున్నారు. ద్వితీయ సంవత్సరం సాధారణ విద్యార్థులు 9494 మంది పరీక్ష రాయగా 3372 మంది మాత్రమే ఉత్తీర్ణులై 35.52 శాతం ఉత్తీర్ణతను సాధించారు. ఒకేషనల్ విద్యార్థులు 1539 మంది పరీక్షకు హాజరు కాగా 618 మంది ఉత్తీర్ణులై 40.15 శాతం ఉత్తీర్ణతను అందుకున్నారు.

ఆరోపణలు నిరూపిస్తే దేనికైనా సిద్ధం

వైసీపీ నేతల సవాల్..

ప్రజాశక్తి-పర్చూరు

ఆధారాలు లేని అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని వైసిపి నాయకులు ప్రత్యర్థులను హెచ్చరించారు. విచారణకు ఎక్కడికి రమ్మన్నా వస్తామని, అవినీతి జరిగిందని నిరూపిస్తే దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. వైసిపి పర్చూరు నియోజకవర్గ ఇన్చార్జి ఆమంచి కృష్ణమోహన్‌పై పలు దినపత్రికల్లో వచ్చిన అసత్య కథనాలపై పార్టీ శ్రేణులు తీవ్రంగా స్పందించారు. మంగళవారం స్థానిక ఆర్అండ్‌బి అతిథిగృహంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్చూరు మండల కన్వీనర్ కఠారి అప్పారావు మాట్లాడుతూ వార్తలు రాసేటప్పుడు వివరాలు అడిగి తెలుసుకొని రాయటం మంచి పద్ధతన్నారు. ఎలా పడితే అలా వార్తలు రాసి ఎదుటి వారిపై బురద చల్లడం మంచిది కాదన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రశాంత వాతావరణాన్ని కలుషితం చేయవద్దని హితవు పలికారు. దగ్గుబాడు సర్పంచ్ రవీంద్రనాథ్ ఠాగూర్ ఆమంచి కృష్ణమోహన్‌పై సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. దీనిపై ఇంకొల్లు మండల కన్వీనర్ బండారు ప్రభాకర్ స్పందిస్తూ ఠాగూర్ ఒక దొంగ అని, అతనిపై రౌడీ షీట్, పోక్సో కేసులు ఉన్నాయని తెలిపారు. అతను ఆరోపిస్తే వివరాలు అడగకుండా పత్రికల్లో గుడ్డిగా ఎలా వ్రాస్తారని ప్రశ్నించారు. అసత్య ప్రచారాలు చేస్తున్న పత్రికలపై పరువునష్టం కేసు వేయనున్నట్లు తెలిపారు. దమ్ముధైర్యం ఉంటే చర్చకు రావాలని పిలుపునిచ్చారు. అవినీతికి అడ్డుకట్ట వేసినందుకే తమపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని దేవరపల్లి ఉప సర్పంచ్ తోకల కృష్ణమోహన్ అన్నారు. పార్టీలో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో ఉన్న సుమారు 30 వేల దొంగ ఓట్లు తీసివేస్తున్నారని, ఓటమి భయంతోనే ఠాగూర్‌తో ప్రత్యర్థులు ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేయిస్తున్నారని వైసీపీ నాయకులు బలరాం విమర్శించారు. దళితులకు అండగా ఉంటున్న ఏకైక పార్టీ వైసీపీ అని కొనియాడారు. ఆమంచిపై వచ్చిన అసత్య కథనాలను వైసిపి నాయకులు ఖండించారు. కార్యక్రమంలో నాయకులు లంకా శివ, ముప్పాళ్ల రాఘవ, మల్లా శ్రీనివాసరావు, దండా చౌదరి, నూర్ అహమ్మద్, కుక్కపల్లి నాగేశ్వరరావు, షేక్ కాలేషా, తిరుమలేశ్వరరావు, కొల్లా శ్రీహరి, గాదె సురేష్, తులసి రాజా, ఆకుల హేమంత్, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి నాయకులు



మాగుంటతో ఒంగోలు కార్పొరేటర్లు

ఎంపీ మాగుంటను కలిసిన కార్పొరేటర్లు

పార్లమెంట్ భవనం సందర్శన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇటీవల ఒంగోలు నగర పాలక సంస్థ కార్పొరేటర్లు విజ్ఞాన యాత్రలో భాగంగా పలు ప్రదేశాలను సందర్శించారు. అందులో భాగంగా మంగళవారం ఢిల్లీ లో ఒంగోలు పార్లమెంటు సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా గా కలిశారు. ఈ సందర్భంగా ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని కార్పొరేటర్లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ల అందరికీ ఎంపి మాగుంట అల్పాహార విందు ఏర్పాటు చేశారు. అనంతరం పార్లమెంట్ భవనాన్ని కార్పొరేటర్లు సందర్శించారు. కార్యక్రమంలో ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, కార్పొరేటర్లు చింతపల్లి గోపిచంద్, ఆదిపూడి శాండిల్య, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

పేద కుటుంబాల్లో నవరత్నాల వెలుగులు

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సురేష్

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న నవరత్నాల పథకాలు పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. చిన్న దోర్నాలలో రెండో రోజైన మంగళవారం జరిగిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రభుత్వ పరంగా ఏ మేరకు లబ్ధి చేకూరిన విషయాన్ని లబ్ధిదారులకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ జగనన్న ఎన్నికల ముందు చేసిన సుదూర పాదయాత్రలో పేదల కష్టాలు తెలుసుకొని చలించిపోయారని, ఆ కష్టాలు తీర్చేందుకు ఆయన అధికారంలోకి వచ్చిన వెంటనే నవ రత్నాల పథకాన్ని ప్రవేశపెట్టి దిగ్విజయంగా అమలు పరుస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు చెందిన కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని, రూ.7 లక్షల వరకు లబ్ధి పొందిన కుటుంబాలు ఉన్నాయని అన్నారు. జగనన్న కాలనీల ద్వారా పేదోళ్ల ఇంటికల నెరవేర్చుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని ఆయన కొనియాడారు. వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు చేసేందుకు ఏమీలేక ప్రధాన ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు సంక్షేమ పథకాలపై విరుచుకు పడుతున్నారని విమర్శించారు. ఈ పథకాలను రద్దు చేస్తామని, కొత్త పథకాలు ప్రవేశపెడతామని ఎక్కడా అనడం లేదని, ఆ పథకాలు కొనసాగిస్తామని చెప్పడం సిగ్గుచేటని ఆయన వ్యంగ్యంగా అన్నారు. గత ప్రభుత్వ కాలంలో అనేక స్కాంలు జరిగాయని ఆరోపించారు. 2014లో చంద్రబాబు చేసిన వాగ్దానాలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని, 2019లో జరిగిన ఎన్నికల్లో టిడిపిని నామరూపాలు లేకుండా చేశారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోని 175 స్థానాలు వైసిపికే దక్కుతాయని, ఆ దిశగా తామందరం కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయా ప్రాంతాల్లో సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, ఎంపిటిసి వెంకటరెడ్డి, సర్పంచ్‌లు పవన కుమార్, యక్కంటి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు గుండారెడ్డి మల్లికార్జునరెడ్డి, జట్టు వెంకటేశ్వరరెడ్డి, జంకె సుబ్బారెడ్డి, జోగి వెంకట నారాయణ, రసూల్, వెన్నా కాశిరెడ్డి, ఎంపిడివో విజయ, ఎంఈవో మస్తాన్ నాయక్, విద్యుత్ ఏఈ నాగేంద్రరెడ్డితో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి సురేష్

కలెక్టర్‌ను కలిసిన ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్‌ఎఫ్) బృందం కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణా సంస్థ ఆదేశాల మేరకు ప్రకృతి వైపరీత్యాల సమయంలో తీసుకోవలసిన కనీస జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు 19 మందితో కూడిన ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం మంగళవారం ప్రకాశం జిల్లాకు వచ్చింది. ఈ బందం 15 రోజుల పాటు ఈనెల 12 నుంచి 27వ తేదీ వరకు జిల్లాలోని తీర ప్రాంత మండలాలు, వివిధ ప్రాంతాలను సందర్శించి అక్కడి ప్రజలకు వాలంటీర్లు, అధికారులు, విద్యార్థులకు ఏదైనా విపత్తు ఎదురైనప్పుడు తీసుకోవలసిన కనీస జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తారన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో వారు గ్రూపు ఫోటో దిగారు.

ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందంతో కలెక్టర్ దినేష్‌కుమార్

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం గ్రామంలో ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో పూరిగుడిసెలు కాలిపోయి సర్వం కోల్పోయిన బాధితులకు మండల టిడిపి ఆధ్వర్యంలో రూ.40 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తుసుగుంట్ల సాయిబాబా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వాకా శేషుబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు దీపాల ప్రసాదరావు, మావద్ద నాగరాజు, కుక్కల వెంకటేశ్వరరావు, జొన్నదుల రెడ్డెయ్య, వామనపల్లి కొటేశ్వరరావు, అనగాని ఏడుకొండలు, యాడోద కృష్ణ, శంకరరావు పాల్గొన్నారు.

తాగునీటి బిల్లులు

వెంటనే అప్‌లోడ్ చేయాలి

- అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు
- కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గ్రామీణ నీటి సరఫరా విభాగంలో తాగు నీటికి సంబంధించిన బిల్లులను వెంటనే అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. బిల్లుల అప్‌లోడింగ్‌లో అవకతవకలకు పాల్పడితే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి సంక్షేమ, అభివృద్ధి అంశాలపై మండల స్థాయి అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనికి సంబంధించి మస్టర్ వెరిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాలను ఎంపిడిఒలు కచ్చితంగా సందర్శించాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, హార్టీకల్చర్ అసిస్టెంట్లు కలిసి హార్టీకల్చర్ ప్లాంటేషన్‌కు సంబంధించిన లబ్ధిదారులను గుర్తించాలన్నారు. బావులు, బోర్లు ఉన్న రైతులకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్య భవనాలైన సచివాలయాలు ఆర్‌బికెలు, హెల్త్ క్లినిక్ లు వేగంగా పూర్తి చేయాలని, ఈ నిర్మాణాలకు సంబంధించి పెండింగ్ బిల్లులను వెంటనే అప్‌లోడ్ చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది ఉదయం, సాయంత్రం బయోమెట్రిక్ హాజరు కచ్చితంగా వేయాలన్నారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్స్ త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ప్రతి రోజూ ఇంటింటికీ వెళ్లి సేకరించాలన్నారు. నీటి గుంటలను, మురికి కాల్వలను శుభ్రం చేయించాలన్నారు. పారిశుధ్యంపై ప్రజలలో అవగాహన కలిగించేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జగనన్న ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి నిర్దిష్ట లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ నిర్మాణాలలో పురోగతి కనిపించాలన్నారు. అవసరమైన లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల నుంచి రుణాలు ఇప్పించి ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసే విధంగా ప్రోత్సహించాలన్నారు. జగనన్న పాలవెల్లువ పథకంలో మరింత మంది పాడి రైతులను భాగస్వాములను చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఒ వెంకటేశ్వర్లు, డిపిఒ జివి నారాయణ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ కొండయ్య, డ్వామా పీడీ కె.శీనారెడ్డి, హౌసింగ్ పీడీ ఈ. పేరయ్య, ఇరిగేషన్ ఎస్ఇ లక్ష్మారెడ్డి, జిఎస్ డబ్ల్యుఎస్ అధికారి ఉషారాణి పాల్గొన్నారు.